# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 19 డిసెంబర్2024

Digital Edition


# శబరిమలలో మండల పూజకు సిద్ధం



ప్రజా గొంతుక డెస్క్ శబరిమలలో అయ్యప్ప స్వామి మండల పూజకు సర్వం సిద్ధమైంది. నవంబరు 16న ప్రారంభమైన మండల పూజ సీజన్ ఈ నెల 26న సన్నిధానంలో జరిగే ప్రత్యేక పూజలతో ముగియనుందిమండల పూజల్లో అత్యంత కీలకమైన ఘట్టం తంగఅంకి కార్యక్రమం. అరన్ములలోని పార్థసారథి ఆలయం నుంచి ఈ నెల 22న ఉదయం 7గంటలకు ప్రారంభంకానున్న తంగఅంకి రథం.. 25న సాయంత్రానికి శబరిమల సన్నిధానాన్ని చేరుకుంటుంది. ఇక గురువారం నుంచి భక్తుల రద్దీ పెరిగిందని ట్రావెన్‌కోర్ దేవాస్వం బోర్డు(టీడీబీ) అధికారులు తెలిపారు. గురువారం శరణ్‌గుత్తి నుంచి పంపావైపు కిలోమీటరు దూరంలో ఉన్న ట్రీక్లస్టర్ వరకు స్వాములు క్యూలైన్‌లో నిలబడ్డారని, రద్దీని నియంత్రించడానికి మారకుట్టం వద్ద క్యూలైన్‌ను 2-3 గంటలపాటు నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో కేరళీయులు కూడా మండలపూజకు వచ్చే అవకాశాలున్నందున ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అరుణ్ నాయర్ నేతృత్వంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో నిర్ణయించారు. "ఎక్కడికక్కడ ఎన్‌డీఆర్ఎఫ బృందాలను మోహరిస్తాం. అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తాం. తెలుగు, తమిళం, హిందీ సహా పలు భాషల్లో డిజిటల్ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేశాం. వృద్ధులు, చిన్నారుల సౌకర్యార్థం నడపండల్ వద్ద ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి వారికి శీఘ్ర దర్శనానికి అనుమతిస్తున్నాం" అని ఆయన వివరించారు. కాగా అటవీ మార్గంలో విష కీటకాల వల్ల భక్తులకు ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో.. నల్లత్రాచు, త్రాచు, రక్తపింజర వంటి పాములను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు మోహరించాయి. పంపానదిలో కూడా పాముల బెడద ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా.. తిరువనంతపురానికి చెందిన బిజోయ్ అనే వ్యక్తి కుమారులు.. అభినవ్, అద్వైత్‌లు సన్నిధానం వద్ద 504 రూబిక్స్ క్యూబ్‌లతో అయ్యప్ప ప్రతిరూపాన్ని రూపొందించారు. ఈ చిత్రం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ చిన్నారులిద్దరూ అయ్యప్ప దీక్ష తీసుకుని.. మొదటిసారి శబరిమలకు రావడం గమనార్హం..!'



# 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం..

ప్రజా గొంతుక డెస్క్ 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ప్రతిష్టాపన, నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి సీఎం రేవంత్ రెడ్డి అంగీకారం తెలపడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్థన్ తెలిపారు.ఎన్టీఆర్ కుమారుడు నందమూరి మోహన కృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ సభ్యులు మధుసూదన రాజు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని గురువారం కలిశారు. హైదరాబాద్‌లో 100 అడుగుల ఎత్తుతో ఎన్టీఆర్ విగ్రహాన్ని నెలకొల్పనున్న సంకల్పాన్ని వివరించారు. ఎన్టీఆర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనుకొంటున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్థలాన్ని కేటాయించి సహకరించాలని కోరినట్లు తెలిపారు. సీఎం సానుకూల స్పందనకు ఎన్టీఆర్ అభిమానులందరూ సంతోషిస్తారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు.



# చంద్రబాబుకు

## కేజ్రీవాల్ సంచలన లేఖ

ప్రజా గొంతుక డెస్క్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర రాజకీయ దూమారం రేగిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందనేంటో తెలియజేయాలని లేఖలో కోరారు. బాబా సాహెబ్ను అమిత్ షా అవమానించారని తన లేఖలో కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు సమర్థనీయం కాదన్నారు. ప్రతిపక్షాలు ఇంతలా ఆందోళనలు చేస్తున్నా.. అమిత్ షా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కూడా అమిత్ షానే సమర్థిస్తున్నారని ఫైర్ అయ్యారు. మీరు ఈ అంశంపై లోతుగా ఆలోచించాలని ప్రజలు ఆశిస్తున్నారని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ లేఖపై టీడీపీ వర్గాలు, చంద్రబాబు ఎలా స్పందిస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.




# నేను చెప్పిందే జరిగింది..

## చంద్రబాబుపై జగన్ షాకింగ్ కామెంట్స్

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారివిరుచుకుపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నేతలతో జగన్ ముఖ్య విషయాలపై చర్చ జరిపారు. ఆరు నెలలు తిరక్కముందే చంద్రబాబు ప్రభుత్వంమీద తీవ్ర వ్యతిరేకత ఉందని.. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదని తెలిపారు. "ప్రతి కుటుంబానికి మనం మంచిచేశాం.. కానీ చంద్రబాబు అంతకంటే ఎక్కువ చేస్తానంటూ, ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికీ ఒక హామీ ఇచ్చారు. మనం కూడా అలాంటి హామీలు ఇద్దామని చాలామంది నాతో అన్నారు. గడచిన ఐదేళ్లలో చరిత్రలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుక వచ్చాం. ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేశాం. మేనిఫెస్టోకు పవిత్రత తీసుకువచ్చాం, ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేశాం" అని మాజీ ముఖ్యమంత్రి అన్నారు.



# ఎవడా యూజ్‌లెస్ ఫెలో...

## సభలో హరీశ్ వర్సెస్ కోమటిరెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో.. నేతలు వ్యక్తిగత దూషణలకు పోతున్నారు. తాజాగా మాజీమంత్రి హరీశ్‌రావు వినియోగించిన పదాలు సభలో గందరగోళానికి దారితీశాయి.తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై నేడు సభలో చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను వివరించారు. ఈ సమయంలో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. 'యూజ్ లెస్ ఫెలో' అంటూ హరీశ్ అనడంతో ఒక్కసారిగా సభ్యులు అభ్యంతరం చెప్పారు. 'ఎవడా యూజ్‌లెస్‌ఫెలో దొంగ అన్నది. నన్ను ఎవడైనా దొంగ అంటే.. వాడిని యూజ్‌లెస్‌ఫెలో అని అన్నాను. అది తప్పా?' అని హరీశ్ మండిపడ్డారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కల్పించుకున్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు లాంటి సీనియర్ ఇలా మాట్లాడడం క్షమించరాని నేరం అని మండిపడ్డారు.తమ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుంటే కడుపు మంటతోనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను దోచుకొని అప్పుల పాలు చేశారని, దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని అన్నారు. హరీశ్ రావు క్షమాపణలు చెప్పాల్సిందేనని పట్టుబట్టారు.హరీశ్ తన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. హరీశ్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు.

# శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానం

ప్రజా గొంతుక నవంబరు 19 డివిజన్ ప్రతినిధి సిరం దాస వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు తేది: 19 – 12 – 2024 గురువారం రోజున ఉదయం 10:35 గంటలకు శ్రీ గణపతి భవాని మృత్యుంజయశ్వర దుర్గామాత అమ్మవార్లకు పూజలు నిర్వహించి అనంతరం దేవస్థానమునకు ఉత్తర దిశలో శ్రీమతి శ్రీ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం (దేవరకొండ మున్సిపాలిటీ గౌరవ కౌన్సిలర్) సహకారంతో బోరు వేయుచున్నాము. ఇట్టి కార్యక్రమం కొండ్ర శ్రీశైలం, గాజుల ఆంజనేయులు, దేవస్థానం అధ్యక్షులు వనం సుజాత జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మస్న మణిదీప్, కోశాధికారి చెరుపల్లి ఎల్లయ్య, కార్యదర్శి పగిడిమర్రి సతీష్, కమిటీ సభ్యులు వనం బిక్షమయ్య మాకం చంద్రమౌళి, పున్న శ్రీను, సైదులు కర్నాటి సూరిలు శ్రీ భవాని మృత్యుంజయ ఆశీర్వాదంతో బోరులో మంచినీరు బ్రహ్మాండంగా రావాలని వేడుకొంటూ బోరు వాహనం వద్ద పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# జీడిమెట్ల "రాజ్ క్లాసిక్ ఫుడ్స్" కంపెనీలో ఉచిత హెల్త్ క్యాంపు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 19 ( ప్రజా గొంతుక )



జీడిమెట్ల పారిశ్రామిక వాడలో "రాజ్ క్లాసిక్ ఫుడ్స్" కంపెనీలో కార్మిక నాయకులు చింతల నాగరాజు ఆధ్వర్యంలో లైఫ్ స్పాన్ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. లైఫ్ స్పాన్ హాస్పిటల్ సీఈవో సురేష్ రాజు, ఎంబిబిఎస్ స్పెషల్ కేర్ కార్పొరేట్ మార్కెటింగ్ రమేష్ రెడ్డిలు పాల్గొన్నారు.కార్మికులకు ఇప్పుడున్న పరిస్థితుల్లో గుండె జబ్బులు, షుగర్, బీపీలు చాలా ఎక్కువ మందికి వస్తున్నందున ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్లు వివరించారు. సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ....లైఫ్ టైం హాస్పిటల్ మా కార్మికులు లకు స్పెషల్ డిస్కౌంట్ ఇవ్వాలని తక్కువ జీతాలతో కార్మికుల ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. అలాగే కార్మికులకు ఓపి ఫ్రీ ఇచ్చేలా చూడాలని డాక్టర్ ని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాగరాజు యూనియన్ అధ్యక్షులు ఉన్న అన్ని కంపెనీలలో వారానికి ఒకటి హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని అలాగే కార్మికులు డాక్టర్ సలహా తీసుకొని డైట్ కానీ, వాకింగ్ కానీ ఇలాంటి చిన్న చిన్న ఎక్సైజ్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు ఈ కార్యక్రమంలో రాజ్ క్లాసిక్ ఎండి రాజు,చింతల నాగరాజు, లైఫ్ స్పాన్ సీఈవో సురేష్ రాజు రమేష్ రెడ్డి లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సిపిఐ వ్యతిరేకం కాదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
బాధితులకు పరిహారం చెల్లించాలి -సభ్యులు బాగం హేమంతరావు





ఖమ్మం నగరంలో అల్లీపూరం కొత్తగూడెం డివిజన్లలో ప్రధాన రహాదారి వెడెల్పు పేరుతో పేద మధ్యతరగతి ప్రజలు నివాసం ఉంటే ఇండ్లు తొలిగిస్తున్నారని ఇండ్లు కోల్పోవడంతో ప్రజలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని రోడ్డు వెడల్పు నేపథ్యంలో ఇండ్లు షాపులు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తక్షణం నష్టపరిహారం చెల్లించాలని ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి షేక్ జానిమియా డిమాండ్ చేశారు. ఈ రోజు ఉదయం కొత్తగూడెం డివిజన్లలో సిపిఐ బృందం కొత్తగూడెంలో రోడ్డు వెడల్పు కింద ఇండ్లు షాపులు కోల్పోతున్న బాధితులను పరామర్శించడం జరిగింది. ఈసందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ.ఖమ్మం సంభానీ నగర్ నుండి చింతకాని మండలం కొదుమూరుకు వెళ్ళేటటు వంటి రహాదారి కొత్తగూడెం అల్లీపూరం రహదారి విస్తరించే దాంట్లో కొత్తగూడెం అల్లీపూరంలో అనేక సంవత్సరాలుగా ఇండ్లు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న పేద మధ్యతరగతి ప్రజలు ఇండ్లు షాపులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు వేడల్పు అభివృద్ధికి కమ్యూనిస్టు పార్టీ అడ్డుకాదు కానీ అనేక సంవత్సరాలుగా ఇక్కడ పేద ప్రజలు ఉంటున్నారు కాబట్టి ప్రభుత్వం గుర్తించి తగిన నష్టపరిహారం అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థలో విలినమైన గ్రామం కొత్తగూడెం అని తెలిపారు.ఇప్పుడు రహాదారి వెడెల్పు పేరుతో సుమారు 40 పేనే ఇండ్లు కోల్పోతున్నారు వారికి వేరే ఆధారం లేదుబాధితులకు తగిన న్యాయం చేయాలి.

# "అంబేద్కర్‌పై కాంగ్రెస్ కపట ప్రేమ"

బీజేపీ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



బీజేపీ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన అభిప్రాయం ప్రకారం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని బ్రతికున్నప్పుడు అవమానించిన కాంగ్రెస్, ఇప్పుడు కపట ప్రేమ చూపిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు.ప్రశాంత్ ముదిరాజ్ చేసిన కీలక వ్యాఖ్యలు..అంబేద్కర్ బ్రతికున్నప్పుడు కాంగ్రెస్ అవమానించింది"హిందూ కోడ్ బిల్లుకు వ్యతిరేకత, పూనా ఒప్పందం సమయంలో జరిగిన సంఘటనలను ఆయన ప్రస్తావించారు.1952 ఎన్నికల్లో అంబేద్కర్‌కు కాంగ్రెస్ మద్దతు ఇవ్వలేదని గుర్తుచేశారు. "125 అడుగుల విగ్రహానికి పూల మాల వేయలేకపోయారు"తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అంబేద్కర్ విగ్రహానికి గౌరవం చూపలేకపోయిందని విమర్శించారు. "నెహ్రూ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..."“అంబేద్కర్ రాజీనామా చేస్తే ఒరిగేది ఏమీ లేదు" అని నెహ్రూ వ్యాఖ్యానించడం కాంగ్రెస్ అసలైన వైఖరికి నిదర్శనమని అన్నారు."బీసీలకు అంబేద్కర్‌ను శత్రువుగా మార్చినది కాంగ్రెస్"ఆర్టికల్ 340 అమలు చేయకుండా బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కుట్ర చేసినట్లు ఆరోపించారు.అంబేద్కర్‌కు న్యాయం చేయాలంటే.ప్రశాంత్ ముదిరాజ్ పేర్కొన్నట్టు, నిజమైన అంబేద్కర్ అనుచరులు కాంగ్రెస్ పార్టీకి "పుట్టగతులు లేకుండా" చేయాలని కోరారు. ఆయన అంబేద్కర్ గారి అసలైన శత్రువు కాంగ్రెస్ అని ప్రజలకు గుర్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ విమర్శలతో రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెర లేచింది. అంబేద్కర్ వారసత్వాన్ని అన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని కూడా విమర్శకులు పేర్కొంటున్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శృంగేరి పీఠం రామ శివ లిఖిత కర పత్రాలు ఆవిష్కరణ

-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



శివ కేశవులకు బేధం లేదని శృంగేరి పీఠం సంస్థ వారు చేపట్టిన రామ,శివ కోట్లాది లిఖిత మహాయజ్ఞం కరపత్రాలను శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో గురువారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి లు ఆవిష్కరించారు.కర పత్రాలలో రామ,శివ నామాలు లిఖించి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, చైర్మన్ రాజమౌళి, ఆకుల నరేష్ బాబుఅనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ... రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గుర్తించి శృంగేరి పీఠం వారు చేపట్టిన రామ, శివ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించడం చాలా గొప్ప విషయం అన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... శివ రామ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనే అవకాశం నేడు రామకోటి రామరాజు ద్వారా రావడం సంతోషం అన్నారు. రామకోటి రామరాజు మీకు అందించే కరపత్రాలలో లిఖిత నామాలు లిఖించి రామకోటి రామరాజుకు అందజేయాలని కోరారు.సామాజిక సామరస్యత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ... భగవన్నామము మించిన నామము మరొకటి లేదన్నారు. రామకోటి రామరాజు మీకు అందించే కర పత్రాలలో నామాలు లిఖించి భగవంతుని కృపకు పాత్రులు కావాలన్నారు.శృంగేరి పీఠం నిర్వాహకురాలు వేముల జయదుర్గ కు పూర్తిచేసి త్వరలో రామకోటి రామరాజు అందజేయనున్నాడు.ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచెంద్రం, దూబకుంట మైత్రాములు, నంగునూరి సత్యనారాయణ, కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవేందర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పరిష్కారం లేకుంటే అసెంబ్లీ ముట్టడికి సిద్ధం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





తెలంగాణలో విద్యాశాఖ పరిధిలో సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 13 రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్షలను ఆయన సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి ఇప్పుడు విస్మరించడం శోచనీయమని" ఆయన విమర్శించారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లును పరిష్కరించాలి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి.ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి.ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో స్థిరత్వాన్ని కల్పించాలి.రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, స్పెషల్ ఆఫీసర్లు, అటెండర్లు వంటి విభాగాలలో పనిచేస్తున్నారని, వారు చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్నారని పర్వతాలు ఆవేదన వ్యక్తం చేశారు.కానీ, సమస్యల పరిష్కారానికి మార్గం చూపాల్సిన విద్యాశాఖ జిల్లా అధికారులు నిరసన దీక్షలపై స్పందించకపోగా, విభాగాల పనులను ప్రైవేట్ ఉద్యోగులతో చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీఈఓ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఏఐటీయూసీ ప్రకటించింది.సమస్యలు పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తామని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి తగిన బుద్ధి చెప్పే వరకు పోరాటం కొనసాగిస్తామని పానుగంటి పర్వతాలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దత్తు నాయక్, కే. చంద్ యాదవ్, ఎస్. మల్లేష్, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, గోపీ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హెూమ్ మినిస్టర్ అమిత్ షాని దేశ బహిష్కరణ చేయాలి

మాజీ ఎంపీపీ రామనాథం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



బిజెపి హెూమ్ మినిస్టర్ అమిత్ షాని దేశ బహిష్కరణ చేయాలని మాజీ ఎంపీపీ రామనాథం అన్నారు.గురువారం అచ్చంపేట పట్టణంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బాబాసాహెబ్ అంబేద్కర్ పదే పదే తాళిసే బదులు భగవంతుని కలిస్తే ఏడు జన్మలు సుకుతమవుతుంది అని చెప్పడం. విడ్డూరంగా ఉంది.దేవుని తలవద్దని మేము ఎక్కడ అనడం లేదు కానీ ఇక్కడ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఎందుకు తలువాలి అని చెప్పడం దుర్మార్గమైన చర్య బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి అనకుండా ఉండుంటే బాగుండేది. కానీ ఇక్కడ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కించపరిచి బాబా సాహెబ్ అంబేద్కర్ ని లేకుండా చేయాలి. రాజ్యాంగం లేకుండా చేయాలి అని రాజ్యాంగాన్ని విలువలు లేకుండా చేస్తున్న బిజెపి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఇయాల హెూమ్ మినిస్టర్ అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని లేదా దేశ ప్రజలకు దేశరతుగా క్షమాపణ చెప్పాలి.చెప్పక పోతే ఖచ్చితంగా క్షమాపణ చెప్పేంత వరకు దేశ బహిష్కరణ చేసినంతవరకు కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చిన అచ్చంపేట పట్టణంలో ఖచ్చితంగా నిరసన కార్యక్రమాలు ఉంటది అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘురాం, ఐ.ఎన్.టి.యూ.సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, కౌన్సిలర్ ఆకుల వెంకటేష్,బాలరాజు,రాఘవులు,ఎన్. ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్, సేవాదళ్ తాలూకా అధ్యక్షులు అంజి,అంజి,బాలకృష్ణ,వెంకటేష్, టౌన్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఇసాక్ సాదిక్,ఖాజా,ఖదీర్,విష్ణు,యూత్ కాంగ్రెస్ దశరథం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నగొట్టి ముక్కలలో ఆర్థిక సాయం చేసిన మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 19 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన షేక్ రహీం గత కొన్ని రోజుల క్రితం మరణించిన సంగతిని తెలుసుకున్న ఆపద్బాంధవుడు పబ్బ మహేష్ గుప్తా తన సొంత డబ్బులు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి భరోసాగా నేనున్నానని 5,000 వేల రూపాయలు గ్రామానికి చెందిన పెద్దల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాజా మాజీ బాలమణి నరేందర్,తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు దశరథ ఎక్స్ ఎంపిటిసి నరసింగ రావు వార్డు సభ్యులు కలమ శ్రీనివాస్,సయ్యద్ సలీం,గ్రామ పెద్దలు పాపయ్య చారి, శంకర్ గౌడ్,సయ్యద్ గౌస్,ఎక్స్ ఉప సర్పంచ్ ఇంతియాజ్,గోమారం బిక్షపతి, మనీ గౌడ్, శ్రీనివాస్,శివకుమార్,సయ్యద్ హాఫీస్, జహంగీర్, ప్రవీణ్, హుస్సేన్ ఫారూఖ్, గూడెం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

వలిగొండ డిసెంబర్ 19
ప్రజా గొంతుక ప్రతినిధి




ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉన్నందున వర్గీకరణ వ్యతిరేక కమిటీ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర మాల మహానాడు పిలుపు మేరకు వలిగొండ మండలం నుండి ఎవరు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లోకు తరలించారు వ్యక్తిగత పూచికతుపై వదిలిపెట్టారు అరెస్టు అయిన వారిలో కూచి మల్ల నగేష్. పెరమల యాదగిరి. రాపోల్ కుమార్ ఉన్నారు

# అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా మాల మహానాడు రాస్తారోకో



వలిగొండ డిసెంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి

పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును.తీవ్రంగా ఖండిస్తూ వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మహానాడు నాయకులు రాస్తారోకో చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అవమానపరిచిన అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల మాజీ మండల అధ్యక్షులు నీలం నరేందర్ సంగిశెట్టి ప్రభాకర్ కాశమల్ల శేఖర్ కట్ట సురేష్. పి అంజయ్య. చలి చీమల కృష్ణ. నరసింహ తదితరులు పాల్గొన్నారు



# శివంపేటకు జిల్లా స్థాయిలో ఖోఖో మొదటి బహుమతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 19 :

మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం ఖోఖో పోటీలో పాల్గొని శివంపేట మండల కేంద్రానికి చెందిన జట్టు మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. మరింత కష్టపడి త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే ఖోఖో పోటీలో పాల్గొని ప్రధాని బహుమతి సాధించాలని జట్టుకు నిషా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జట్టు సభ్యులతో పాటు, పిటిఉపాధ్యాయులు శ్రీకాంత్ పాల్గొన్నారు.





# తురకలకుంటలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జోరుగా కొనసాగుతోంది

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

నల్లవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తురకలకుంటలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిన్నటి నుంచి వేగంగా కొనసాగుతోంది. రేపటి నుంచి నల్లవారిపల్లి గ్రామంలో సర్వే ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచించారు.ఈ సర్వే కార్యక్రమంలో గ్రామ సెక్రటరీతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేతమల్ల పెద్దయ్య, మారుపాకుల వెంకటయ్య, దాత్రా దేవేందర్, ఇటికాల వెంకటరెడ్డి, మైబు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల మహిళా ప్రెసిడెంట్ ఇటిక్యాల జయమ్మ, ఏఎంసీ డైరెక్టర్ సంపత్ కుమార్, టి మల్లయ్య, గజ్జ కృష్ణయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.సర్వే వేగవంతం కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి వర్ధంతి లో కుత్బుల్లాపూర్ ముదిరాజ్‌లు

హైదరాబాద్ డిసెంబర్19 ( ప్రజా గొంతుక )



ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు స్వతంత్ర సమరయోధులు కుల సంఘాల అధ్యక్షుడు హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ట్యుటోరియల్ బుక్ గ్రంధాన్ని ఏర్పాటుచేసిన మహా నాయకుడు కుల సంఘాల ఆధ్వర్యంలో పత్రిక చంద్రకాంత వ్యవస్థాపకులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 57 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీ బస్టాండ్ సికింద్రాబాద్ ఉన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్, కోలా రవీందర్ ముదిరాజు, గుమ్మడి మధుసూదన్ రాజ్ ముదిరాజ్, తోడేటి సత్యం ముదిరాజ్, దమ్మని శివ ముదిరాజు లు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడలో అడ్వకేట్ వీరేందర్ రెడ్డి వారి దశ దిన కర్మలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, పసుల నర్సింహా యాదవ్, చేగు సుధాకర్, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి,మరికొంత మంది నాయకులు పాల్గొని, తమ శ్రద్ధ చూపించారు.

# అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.అయన వ్యాఖ్యలపై తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. అమిత్ షాను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి డిమాండ్ చేశారు.అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని ఆమె అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత్రే లేదని ఎద్దేవా చేశారు. ఓ వైపు కాంగ్రెస్ నేతలు స్వాతంత్ర్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి మండిపడ్డారు.

# భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాపై మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో






శంషాబాద్: ఏఐటీయూసీ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో, భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డా వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ తో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ప్రధాన డిమాండ్లు:మంచినీళ్లు, ఐదు రూపాయల భోజనం,మరుగుదొడ్లు,వసతి కోసం టాయిలెట్స్ నిర్మాణం.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, మండల ఏఐటీయూసీ కార్యదర్శి రాజు నరేష్ నాయక్ మరియు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భవన నిర్మాణ కార్మికుల యొక్క మౌలిక అవసరాలను గుర్తించి, వారి పనితీరును మెరుగుపరచేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చేసిన కీలకమైన అడుగు.

# బలగం మొగిలయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన గూడెపు అమరేందర్.

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 19దుగ్గొండి



మారుమూల ప్రాంతం పుట్టి పెరిగి వెనుకటి కథలను చెప్పుకుంటూ గడిపారు బలగం సినిమాతో రెండు తెలుగు రాష్ట్రాలకు బలగం మొగిలయ్య అనే పేరు ప్రపంచానికి తెలిసింది కిడ్నీ వ్యాధితో గత కొంతకాలంగా చికిత్స చేసుకుంటూ మరణించారు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడపు అమరేందర్ మొగిలయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం మండల ఉపాధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదకర వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలి, అలాగే మంత్రి పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు.తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం జరిగింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ "అమిత్ షా వ్యాఖ్యలపై అసంతృప్తి"అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ పట్ల గౌరవం లేనట్లు కనిపిస్తోందని విమర్శించారు.ఆయన మాటలపై సమాజానికి తప్పుదారి చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు."బీజేపీ నేతల చిత్తశుద్ధి లేనే లేదు"దళితుల పట్ల బీజేపీ నాయకులకెప్పుడు నిజమైన నిబద్ధత ఉండదని మండిపడ్డారు.అంబేద్కర్ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తోందని అన్నారు."వీడియో ఎడిటింగ్ సాకులు"అమిత్ షా మాటలు ఎడిట్ చేశారని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ఇది బీజేపీ చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడమేనని ఆయన అన్నారు.నిరసనలో పాల్గొన్న ప్రముఖులు..టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఈ నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు అమిత్ షా రాజీనామా వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# యువ వికాసం కాదు, యువ విద్రోహం

– ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ 5 లక్షల విద్య భరోసా కార్డు ఎక్కడ?
తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎక్కడ? ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణలో యువ వికాసం పేరుతో విద్యార్థులకు మోసం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరిస్తోందని ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన 5 లక్షల విద్య భరోసా కార్డు ఇప్పటికీ అమలులోకి రాలేదని విమర్శించారు."ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్న హామీ గాలిలో కలిసిపోయింది. విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు ఇంకా విడుదల చేయకపోవడం దారుణం," అని ఆకాష్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి వద్దే విద్యాశాఖ మంత్రిత్వం ఉండి కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.5 లక్షల విద్య భరోసా కార్డు హామీ అమలు కాలేదు.ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయలేదని విద్యార్థులు మోసపోయారు.విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ యువతను నిర్లక్ష్యం చేస్తున్నారని, నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆకాష్ నాయక్ విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై తక్షణ స్పందన లేకుంటే,రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు."విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ఏఐఎస్ఎఫ్ అన్ని స్థాయిల్లో పోరాటం చేస్తుంది," అని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.

# హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి.

సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్
వలిగొండ డిసెంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి.




అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని,అపహాస్యం చేయడానికి ప్రయత్నించిన. వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమితాషా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు,సామాజిక శక్తులకు,సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి జరిగిన అవమానమని అన్నారు అమితాషా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలో కులతత్వంతో ఉన్నారని , రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువు అయిందన్నారు భారతదేశంలో సామాజిక న్యాయం ,సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందని అమితాషా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 19 నర్సంపేట



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తోనే నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి కౌన్సిలర్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణం 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ దొంతి మాధవరెడ్డి సహకారంతో నిధుల ద్వారా ఒక కోటి అరవై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్, ములకల అంజలీ-అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నరేందర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు,

# ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజా గొంతుక నవంబరు 19 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల23 నుండి 25 సిద్దిపేట లో జరగబోయే ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్ దేవరకొండ లో పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఏబీవీపీ దేవరకొండ నగర కార్యదర్శి అంకురి శ్రీకాంత్ మాట్లాడుతూ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేశ్యంతో పనిచేస్తూ వివేకానందుని స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయ సాధనలో విద్యార్థులను జాతీయవాదులుగా చేస్తున్న విద్యార్థి సంఘం అన్నారు. అన్ని రంగాల విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తూనే, ఎన్నో విద్యార్థి నిర్మాణాత్మక కార్యక్రమాలను నిత్యం చేస్తూనే, సామాజిక ఉద్యమాలను కూడా నిర్వహిస్తుంది. ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది ఏబీవీపీ యొక్క 43వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో డిసెంబర్ 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో నెలకొని ఉన్న విద్యారంగ, రాష్ట్ర, నిరుద్యోగ సమస్యలపై తీర్మానాల ప్రవేశపెట్టి ఉద్యమ కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని, ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమం లో కార్తీక్,సాయి, కావ్య, ఊర్మిళ, రుక్మిణి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు..

# అసెంబ్లీ సమావేశాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

వికలాంగుల హక్కుల కోసం ఉద్యమం చేస్తాం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం జరిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు.గిద్దె రాజేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు.గిద్దె రాజేష్ మాట్లాడుతూ..78 సంవత్సరాలు గడిచినా, స్వతంత్ర భారతదేశంలో వికలాంగులు రాజకీయ అధికారం నుంచి పూర్తిగా వంచితులయ్యారని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల అభివృద్ధికి హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు వాటిని నెరవేర్చలేదని ఆరోపించారు.ప్రత్యేక చట్టాలు తీసుకురావడం ద్వారా వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరాన్ని తెలిపారు.ముఖ్య డిమాండ్లు:స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.వికలాంగుల పెన్షన్ను ?6000కు పెంచాలి.ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం అందించాలి.వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేయాలి.వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.గిద్దె రాజేష్ మాట్లాడుతూ సంఘం నేతలకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం వేగంగా పెంచాలని గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. వికలాంగుల హక్కుల సాధన కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ముఖ్య నేతలు జాదవ్ పండరి జిల్లా అధ్యక్షులు,కొల్లూరి ఈదయ్య బాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు,గుడిపల్లి సుమతి మహిళా నాయకురాలు,బైండ్ల భూపతి,బర్దావల్ రామ్ సింగ్,లకావత్ మోహన్ మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు,కవిత మహిళా నాయకురాలు,ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

# దేశ ప్రజలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 19




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో భారత రాజ్యాంగం,అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసిస్తూ శాయంపేట సెంటర్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దేశ ప్రజలకు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు.అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లుగా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లె బోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మా జిల్లా ఎప్పుడూ ముందుంటుంది

....- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 19.12.24.కరుణాకర్.







పర్యావరణ పరిరక్షణలో మా జిల్లా ఎప్పుడూ ముందుంటుంది ....- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిగౌరవ అతిథి, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు.ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, %గూనా% భిక్నూర్ %ఎవీ% వారి వారి పర్యావరణ ఉపన్యాసాలతో విద్యార్థులకి చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిఏఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సీజీఆర్ సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిగౌరవ అతిథి, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు.ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, జెడ్పి హెచ్ ఎస్.భిక్నూర్ హెచ్ ఏం.వారి వారి పర్యావరణ ఉపన్యాసాలతో విద్యార్థులకి చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిఏఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సీజీఆర్ సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇకపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ పేరు మార్పుగుర్రంపోడు బ్యాంక్ మేనేజర్ సురేంద్రబాబు ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు,



తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవిబి ) గా చెలామణిలో ఉంటూ సేవలు అందిస్తున్న బ్యాంక్ పేరు భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజిబి)గా మారనున్నదని నల్లగొండ జిల్లా గుర్రంపోడు బ్రాంచి మేనేజర్ సురేంద్రబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బ్యాంకులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ బ్యాంకు పేరు మార్పును ఖాతాదారులు,ప్రజలు, రైతులు గమనించాలని కోరారు.అదేవిధంగా ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక కారణంగా బ్యాంక్ ఏటీఎం కార్డులు మార్చుకోవాలని, మొబైల్ బ్యాంకింగ్ కూడామారుతుందన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మార్పులు చేర్పులు ఉంటాయని, అప్పుడు బ్యాంకింగ్ సేవలో అంతరాయం ఉంటుందని అన్నారు. ఈ అసౌకర్యాన్ని ఖాతాదారులకు తెలి యచేస్తూ అత్యవసర లావాదేవీలు డిసెంబర్ 27 తారీఖు లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సరంలో పూర్తిగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ గా మారుతుందన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఫుట్బాల్ అండ్ అథ్లెటిక్స్ పోటీలకు నేరేడు గోమ్మా క్రీడాకారుడు



ప్రజా గొంతుక డిసెంబర్ 19 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నల్లగొండ జిల్లా మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో కేతావత్ రామ్ చరణ్ ఫుట్బాల్ అండ్ శ్రావణ్ వాలీబాల్ అథ్లెటిక్స్ సురేష్ షాట్ పుట్ డిస్కో పదమ స్థానం గెలుపొందారు నేరేడుగొమ్మ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 27 నుండి 30 వరకు జరుగు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో జిల్లా జట్టు తరుపున పాల్గొంటాడు అని వ్యాయామ ఉపాధ్యాయుడు కేతావత్ శ్రీను తెలియజేసారు.ఎంపీడీవో శ్రీధర్ ప్రిన్సిపల్ లాలు ఎంపీడీవో బృందం శ్రీను అభినది%శీ%చారు



## శబరిమల యాత్రకు బయలుదేరిన గుర్రంపోడు అయ్యప్ప స్వాములు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలధారులు గురువారం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో ఇరుముడులు కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు.గురుస్వాములు వెలుగు యాదయ్య,సముద్రాల దైవాదీనం,గంగసాని సతీష్,పగిళ్ళ శేఖర్ లు అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలను ధరించి 41 రోజులు కఠిన నియమనిష్టలతో ఉండి నేడు శబరిమల యాత్రకు బయలుదేరి విజయవంతంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కిరణ్ కుమారాచార్యులు, అయ్యప్ప స్వాములు,భక్తులు, బంధువులు,మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బలగం" చిత్ర క్లైమాక్స్ పాట గాయకుడు కన్నుమూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణలో సంచలనం సృష్టించిన "బలగం" చిత్ర క్లైమాక్స్ పాటతో ప్రజల గుండెలను కదిలించిన గాయకుడు మొగిలయ్య ఈరోజు తెల్లవారుజామున తీవ్ర అనారోగ్యంతో కన్నుమూశారు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న ఆయన వరంగల్ జిల్లా దుగ్గొండి గ్రామంలో మృతి చెందారు."బలగం" చిత్రంలో ప్రముఖ దర్శకుడు వేణు యెల్డండి తెరకెక్కించిన క్లైమాక్స్ పాట "తోడుగా మాతో ఉండి", సినిమాకు గుండెకాయగా నిలిచింది. ఈ పాటను పాడిన మొగిలయ్య-కొంరమ్మ దంపతులు, ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు.మొగిలయ్య వైద్య ఖర్చుల కోసం చిత్రబృందం, డైరెక్టర్ వేణు యెల్డండి, అలాగే ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించాయి. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్, మొగిలయ్య దంపతులకు ఇంటి స్థలం, నిర్మాణం చేయిస్తామని, వైద్య ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు.మొగిలయ్య మరణం పట్ల బలగం చిత్రబృందం, సినీ ప్రముఖులు దర్శకుడు వేణు,అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో. పారాలిగలు. వాలంటీర్ ల కొరకు దరఖాస్తు లు ఆహ్వానం.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 19.12.24.కరుణాకర్

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం లో కామారెడ్డి జిల్లా మొత్తంగా పారా లీగల్ వాలంటీర్స్ ఎంపిక కై నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. కావున ఆసక్తి కలిగిన మరియు సేవ దృక్పథం ఉన్న వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి నందు దరఖాస్తు చేసుకోగలరు పారాలీగల్ వాలంటీర్ గా ఎంపిక కొరకై కావాల్సిన అర్హతలు :

1) అభ్యర్థికి కనీసం 18 ఏళ్ల వయస్సు ఉండాలి.
2) పదవ తరగతి ఉతీర్ణత కలిగి ఉండాలి .
3) సామాజిక సేవను అందించాలనే ఉత్సాహం కలిగి ఉండాలి.
4) ఎలాంటి రాజకీయ కార్యకలాపాలలో ఉండకూడదు .
5) ఎలాంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు.

పారా లీగల్ వాలంటీర్లకు ఎలాంటి జీతం చెల్లించబడదు. స్టేట్ అథారిటీ నిర్ణయించినంత కొంత గౌరవప్రద రుసుము చెల్లించబతుంది

దరఖాస్తుల చివరి తేదీ 26.12. 2024 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలి.

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్



అమిత్ షా క్షమాపణలు చెప్పాలి అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి మహానుభావులు పేట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గు చేటు మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సిములు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని మండల అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సిములు హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది.దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు.దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు.ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని హెద్దెవా చేశారు.అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే మీరు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు.ఆ మహానుభావులు పేట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.

# ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణను వ్యతిరేకిస్తూ జస్టిస్ షమీం కు వినతి పత్రం అందించిన మాలమహానాడు నాయకులు.

ప్రజా గొంతులో న్యూస్ డిసెంబర్ 19 నర్సంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఏ బి సి డి వర్గీకరణ కొరకు నిజనిర్ధారణ చేయడానికి రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీము అత్తర్ గారి నాయకత్వంలో సింగిల్ బెంచ్ ధర్మసనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.హనుమకొండ లోని కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు నిజనిర్ధారణ చేయడానికి ప్రజాసంఘాలు విద్యావేత్తల ఉద్యోగుల యువకుల మహిళల అభిప్రాయం తెలుసుకోవడానికి ధర్మాసనం కలెక్టర్ కార్యాలయానికి విచ్చేయగా నర్సంపేట కు చెందిన మాల మహానాడు నాయకులు ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితులంతా కలిసి ఉండాలని రిజర్వేషన్లను కలిసి ఉపయోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ అందిపుచ్చుకోవాలని ధర్మాసనానికి వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.రాజ్యాంగంలోని 341 నిబంధన ప్రకారం దళితులను విడదీయరాదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కొనసాగించాలని ఎస్సి ఏబిసిడి వర్గీకరణను రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేయద్దని కోరారు.ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ దార్లరమాదేవి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీర ప్రకాష్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమల్ల కమలాకర్ వరంగల్ జిల్లా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పెరమండ్ల రవి తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా

వేతనాల పెంపు బకాయి వేతనాలు పర్మినెంట్ కోసం డిసెంబర్ 27, 28 తేదీల్లో సమ్మె

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచాలని పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని జేఏసి డిమాండ్ చేశారు .వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలనిపిఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి చట్టబద్ధ సౌకర్యాలను కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 17 12 2024 గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం పై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించింది అనేక జిల్లాల్లో కార్మికులను ఇండ్ల వద్దకు వెళ్లి అక్రమ అరెస్టులకు పాల్పడింది హైదరాబాదుకు వస్తున్న వాహనాలను మార్గమధ్యంలో అడ్డుకొని కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించారు నిర్బంధాలను ఛేదించుకొని హైదరాబాద్ చేరుకున్న కార్మికులను కూడా ఇందిరా పార్కు వద్ద అరెస్టు చేశారు ముందస్తు పర్మిషన్ ఇచ్చి అర్ధరాత్రి ఇచ్చిన పర్మిషన్ ని రద్దు చేయడం పట్ల జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా ఇందిరాపార్కు చేరుకున్న పోలీస్ అధికారులు కొన్ని గంటలపాటు కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు అనుమతించారు అనేక నిర్బంధాలను అధిగమించి ధర్నా చౌక్ వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు చేరుకొని ధర్నాలో పాల్గొని జయప్రదం చేశారు ఈ సందర్భంగా ఇందిరాపార్క్ వద్ద సభ జరిగింది ఈ సభకు అధ్యక్ష వర్గముగా గ్రామపంచాయతీ యూనియన్ ఏఐటియుసి నుండి రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నుండి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు కామ్రేడ్ పాలడుగు భాస్కర్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసూర్యం టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. జేఏసీ కో కన్వీనర్ వి అరుణ్ కుమార్ ఎం వెంకటయ్య టియుసిఐ చాగంటి వెంకటయ్య సిఐటియు జయ వెంకటేష్ సిఐటియు బి వెంకట్రాజ్యం ఏఐటియుసి శివబాబు వెంకన్న అరుణ్ అక్క యాదయ్య ఐఎఫ్టియు బింగి గణేష్ చిలుక మారుతి టిజికేఎస్యు పాలడుగు సుధాకర్ సిఐటియు లు పాల్గొని ప్రసంగించారు ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని అదనపు కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ విచ్చిన హామీ ప్రకారం పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని రెండవ పిఆర్సి లో పంచాయతీ సిబ్బందిని అర్హులుగా గుర్తించాలని జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 54 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లు గుమాస్తాలకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని పంచాయతీ సిబ్బంది అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మహాధర్నా రాష్ట్ర ప్రభుత్వాన్ని జేఏసీ డిమాండ్ చేసింది కార్యాచరణ ఖరారు ఇందిరా పార్కులో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను తయారు చేశారు పోలీసుల అరెస్టులు నిర్బంధాన్ని నిరసనస్తు డిసెంబర్ 18 19 తేదీల్లో రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని వేతనాలు పెంపు బకాయి వేతనాలు పర్మినెంట్ డిమాండ్ పై డిసెంబర్ 27 28 తేదీల్లో రెండు రోజులు టోకెన్ సమ్మె చేయాలని జేఏసీ నిర్ణయించింది అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే తదుపరి జేఏసీ నిరోధిక సమయ తేదీన ఖరారు చేయాలని భావించారు

# నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు

జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చిరెడ్డి కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం గణపురం గ్రామంలో పరిగి రాంమోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సందర్భంగా గ్రామాలలో అధిక మొత్తంలో పెద్ద ఎత్తున ఇల్లు లేని నిరుపేదలను గుర్తించడం జరుగుతుందని కార్యదర్శి అన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు బచ్చిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ చేస్తుందని అదేవిధంగా 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అనేక హామీలు పనులు ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేస్తుందని చెబుతూ గతంలో తెలంగాణ రాకంటే ముందు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు అప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన ఇండ్లు అప్పటినుండి పది సంవత్సరాలు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎన్నో బూటకపు మాటలు చెప్పి ప్రజలను నట్టేట ముంచాడు అదే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక ఏడాదిలోనే అనేక హామీలు అమలు చేస్తూ నిజమైన నిరుపేదలను గుర్తించి ప్రజలు కట్టుకోవడానికి ఇల్లు మంజూరు చేయడం జరిగింది.గణపురం గ్రామాల్లో కూడా ఉదయం నుండి రాత్రి వరకు ప్రతి గడపగడప తిరుగుతూ నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో సెక్రటరీ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది.కచ్చితంగా పేదలకు అందే విధంగా కృషి చేస్తున్నాం పేదల కోసమే నిలబడతాం.పేదల పక్షాన వారికి న్యాయం చేకూరుస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్,బుడోళ్ళ శ్రీనివాస్, మ్యాకల రమేష్,బుగ్గన్న,మల్లయ్య, రంగారాములు,పీల్డసిస్టెంట్ బీరయ్య,దామోదర్ గౌడ్,వార్ల వెంకటయ్య,లక్ష్మి బాయి, బుద్యానాయక్,పంద్యానాయక్, రాజునాయక్,మహిళలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెనక్కి తీసుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రజా గొంతుక /కామారెడ్డి జిల్లా:




ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ పై వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని విమర్శించే స్థాయి అమిత్ షా కు లేదని" పేర్కొన్నారు. ఆయన రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు ఆయన సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకంగా ఉన్నట్లు పానుగంటి మండిపడ్డారు. ఆయన అన్నారు, "బాబాసాహెబ్ అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించకూడదని మనుస్మృతి, ఆర్ఎస్ఎస్ భావజాలం అమిత్ షాకు నేర్పుతోందని" అన్నారు.దళితులను ఈసడించడం మరియు సామాజిక న్యాయం కోరే వారిని అవమానించడం అనేది సంఘ్ పరివార్ మార్గం అయిందని పానుగంటి పేర్కొన్నారు.అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను ఉద్ధృతంగా విమర్శించారు. ఆయన "అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్" అని చెప్పారు మరియు "ఇన్నిసార్లు భగవంతుడి పేరు తలిస్తే స్వర్గప్రాప్తి కలిగేది" అని పేర్కొన్నారు.అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీ మరియు ఆర్.ఎస్.ఎస్. యొక్క త్రివర్ణ పతాకం మరియు అశోకచక్రం పై ఉన్న అవగాహన లేకపోవడం మరియు భారత రాజ్యాంగం పై గౌరవం లేకపోవడాన్ని నిరూపించాయని పానుగంటి అన్నారు.ఆర్.ఎస్.ఎస్. కార్యాలయం మీద 50 సంవత్సరాలు త్రివర్ణ పతాకం ఎగురవేయడానికి నిరాకరించడాన్ని, గాంధీ హత్య తరువాత ఆర్.ఎస్.ఎస్. పై నిషేధం విధించడాన్ని పానుగంటి గుర్తుచేశారు.రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ఆర్.ఎస్.ఎస్. హామీ ఇచ్చినా, అమిత్ షా తన మాటలతో అంబేద్కర్ ను అవమానించారని అన్నారు.

# మా ఊరికి బస్సు నడపండి. పోసానిపేట గ్రామస్థులు. డిపో మేనేజర్ కు వినతి పత్రం.

రామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. 19.12.24.



పోసానిపేట్ సమీప గ్రామాలకు బస్సు సౌకర్యం..కొరకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి... కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసాని పేట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వి డి సి ఆధ్వర్యంలో కామారెడ్డి డిపో మేనేజర్ ఇందిరా మేడం గారికి గిరి రెడ్డి మహేందర్ రెడ్డి గారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఉదయం మూడు ట్రిప్పులు, సాయంత్రం మూడు ట్రిప్పులు కామారెడ్డి పాత బస్టాండ్ నుండి వడ్లూర్, రంగంపేట రైల్వే గేట్, పోసంపేట్ రైస్ మిల్, పోసంపేట్ గ్రామం, గంజి వాగు, రామారెడ్డి మరియు మద్దికుంటకు అదనపు బస్సు ఇవ్వాలని డిపో మేనేజర్ గారిని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ గారు రేపటినుండి అదనపు బస్సు సౌకర్యం కలిపించాలని ఆర్టీసీ సి ఐ.లింగమూర్తి కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉప్పల్వాయి మాజీ ఎంపీటీసీ ఉమాదేవి దత్తాద్రి, నర్సిములు వీడీసీ సెక్రటరీ, గంద్ర నర్సిములు, చాకలి బాలయ్య, చాకలి సాయిలు, పల్లెం లింగం, పల్లెం నిశాంత్, నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బండి పోచయ్య, ఇస్త్రిరి సాయిలు మరియు గ్రామం వీడీసీ కమిటీ వారు పాల్గొన్నారు.బస్సు సౌకర్యం అడగంగానే వేసినందుకు డి ఏం కు.సి ఐ.కి జిల్లా కాంగ్రెస్ ఉప అధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి మరియు పోసానిపెట్ తో పాటుగా వడ్లూర్, ఇస్రాజీవాడి, రంగంపేట్, మోషంపూర్, ఉప్పల్ వాయి, గోగుల్ తాండ, రామారెడ్డి, ఇస్సన్న పల్లి, మద్దికుంట గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చెయ్యాల్సిందే ఏబిసిడి వర్గీకరణ న్యాయమైంది

దీనికి మిగతా అన్ని కులాలు సహకరించాల్సిందే-వర్గాలుగా విడిపోయి కులంగా కలిసుందాం మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజెఎఫ్)రాష్ట్ర కార్యదర్శి జిల్లా రమేష్ బాబు



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పట్ల గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో వర్గీకరణ చేయాల్సిందేనని ఇది న్యాయమైన పోరాటమేనని తెలంగాణ రాష్ట్ర మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి జిల్లా రమేష్ బాబు అన్నారు. దీనివలన ఎస్సీలలో ఉన్న మిగతా 58 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ కోరుకున్న సమ సమాజం ఏర్పడుతుందని రాజ్యాంగం ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత వాటర్ రావాల్సిందేనని అలా చేసినప్పుడే రాజ్యాంగం ద్వారా అందిన ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నిన్న హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షమీం అక్తర్ గారి అధ్యక్షతన ఏక సభ్య కమిషన్ ని కలిసి రమేష్ బాబు వినతి పత్రం అందజేశారు. జస్టిస్ గారితో మాట్లాడుతూ గతంలో 1994 బి95 సంవత్సరాలలో ఉషా మెహ్రా కమిషన్ అలాగే తర్వాత వచ్చిన రామరాజు కమిషన్లు కూడా వర్గీకరణ పట్ల వివరాలు సేకరించి వర్గీకరణ చేయడం సమంజసమేనని వివరణ ఇవ్వడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలు ఉంటే దాంట్లో కేవలం ఒక వర్గం వారే ఎస్సీలకు సంబంధించిన అన్ని అవకాశాలను తీసుకుంటున్నారని దీని ద్వారా మిగతా 58 ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని కేవలం వర్గీకరించడం వల్లనే మిగతా అన్ని ఉపకులాలకు న్యాయం జరుగుతుందని దీనికి ఎస్సీ కులాలతో పాటు మిగతా అన్ని కులాలు కూడా తమ సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జోగుల కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కంజర్ల భాస్కర్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి ఉపాధ్యక్షులు సదరం రామారావు ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్త కార్యదర్శి కన్నాల రవి మరియు కోశాధికారి గాదె నవీన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,మధు,బాబు,కార్యదర్శులు వడ్డేపల్లి రాజు,బొక్క.రాజు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి విచ్చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా ఆలయానికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.అయ్యప్ప దేవాలయ గురు స్వాములు ఆయనను ఘనంగా శాలువులతో సత్కరించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురు స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి శంకర్ గురు స్వామి మరియు గురు స్వాములు చింతల సాయిలు అంతటి రాము గౌడ్ పెద్దగోని రమేష్ గౌడ్ సుక్క సుదర్శన్ కందుల వెంకటేశం గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెడలో తాళిబొట్టుతో పార్టీకి వచ్చిన హీరోయిన్ కీర్తి సురేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ రీసెంట్‌గా తన చిన్ననాటి స్నేహితుడైన ఆంటోని తటిల్‌తో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.15 ఏళ్లుగా రిలేషన్‌లో ఉన్న ఈ జంట గోవాలో గ్రాండ్‌గా తెలుగు సంప్రదాయంలో మ్యారేజ్ చేసుకున్నారు. అనంతరం క్రిస్టియన్ పద్ధతిలో కూడా పెళ్లి చేసుకున్నారు.ఈ క్రమంలో కీర్తి సురేష్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.సాధారణంగా హీరోయిన్స్ చాలా మంది తమకి మ్యారేజ్ అయినా కూడా మెడలో ఒక్కరోజు కూడా తాళి ఉంచుకోరు. ఫ్యాషన్ అంటూ వాటిని తీసి బీరువాలో పెట్టేస్తారు.ముఖ్యంగా బాలీవుడ్ హీరోయిన్స్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఏ హీరోయిన్ మెడలో కూడా తాళి కనిపించదు. అయితే తాజాగా కీర్తి సురేష్ పెళ్లి తర్వాత ముంబైలో జరిగిన ఓ పార్టీకి వెళ్లింది. అక్కడికి మోడ్రన్ డ్రెస్‌లో వెళ్లడమే కాకుండా మెడలో తాళిబొట్టుతో వెళ్లింది. దీంతో మహానటి మోడ్రన్ డ్రెస్‌లో మంగళ సూత్రంతో కనబడిన వీడియోను బాలీవుడ్ మీడియా తెగ వైరల్ చేస్తోంది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు మిగతా హీరోయిన్స్ కూడా నిన్ను చూసి నేర్చుకోవాలంటూ కీర్తిని పొగడ్తలతో ముంచేస్తున్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వక్యలు చేయడం సిగ్గుచేటు

అమిత్ షా క్షమాపణలు చెప్పాలిఅంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి మహానుభావులు పెట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గు చేటుమండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది.దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు.దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు.ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని హెచ్చరిక చేశారు.అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే మీరు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు.ఆ మహానుభావులు పెట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.

# ధనుర్మాస పూజలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ధనుర్మాస పూజా కార్యక్రమంలో భాగంగా గురువారం తెల్లవారు జామున హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరేహరే నామ సంకీర్తనలతో భక్తి పాటలతో గ్రామంలోని ప్రతి వీదుల గుండా తిరుగుతూ భక్తులను మేలుకొలుపుతారు.చివరకు శ్రీ సితారామచంద్ర దేవాలయానికి చేరుకొని భజనలు చేసి అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమం లో దేవాలయ చైర్మన్ దాచపల్లి మనోహర్ గుప్త,పూజారి భోగ మాదవులు డబ్బికార్ జ్ఞానేశ్వర్ బొమ్మ రాములు అత్తపురం రాజు రెడ్డి,రాచకొండ చారి పులిగిల్ల బాబు చారి ,సోమ శ్రీను,వరకాంతం పద్మారెడ్డి,బాలభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలోని బంగారు గడ్డ తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికల) లో గురువారం రోజున స్వపరి పాలన దినోత్సవం జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషించి పాఠాలు చెప్పడం జరిగిందనీ అన్నారు.. భోజనం అనంతరం జరిగిన సమావేశంలో వారు బోధించు సమయంలో తమ యొక్క అనుభవాలను పంచుకున్నారు. సమాజం అన్ని రంగాల్లో ముందంజ వేయడానికి ఉపాధ్యాయ వృత్తి కీలకమైనదని ఈ పాత్రను మేము పోషించినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు .విద్యార్థులు తమ యొక్క అనుభవాలను వ్యక్తపరిచారు.అదే విధంగా వారి యొక్క పాఠాలను విన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుకు గురైన విద్యార్థిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం రోజున పరామర్శించారు కోరుట్ల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని కృష్ణారావు పరామర్శించి తగిన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు విద్యార్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం గురుకుల లా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు అంతకుముందు పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జువ్వాడి కృష్ణారావు సందర్శించి పాఠశాల విద్యార్థులతో భోజనము ఇతర వసతుల గురించిఅడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జెట్టి లింగం తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ నాగభూషణం లింబాద్రి నర్సయ్య ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

# మహనీయుడు అంబేద్కర్ ను అవమానించడమంటే మాతృ దేశాన్ని అవమానించినట్లే..!

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



భారత రాజ్యాంగ నిర్మాత విశ్వరత్న బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారిని రాజ్యసభలో జరిగిన రాజ్యాంగ వజ్రోత్సవాల చర్చల్లో ప్రతిపక్షాలపై వున్న ఈర్ష్య ను అంబేద్కర్ పై చూపడం కేంద్ర హెూంశాఖ మంత్రి గా అమిత్ షా కు తగదని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పేర్కొన్నారు.గురువారం కోరుట్లలోని తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీపై వున్న అక్కసుతో అంబేద్కర్ గారిని అవమానించారని దేశమంతా అంబేద్కర్ యిజం అవసరమని దేశం కోసం ఆయన చేసిన త్యాగాలకు ఎవరు సరిపోరని హిందువులు గా తమ దైవాన్ని కోలవడంలో ప్రతి హిందువు బాధ్యత గా వున్నారని స్వర్గం నరకం దేవుడి నిర్ణయం అని మీరు ప్రత్యేకించి అంబేద్కర్ నామస్మరణ పై మాట్లాడం సబాబుగా లేదని మరోసారి అలాంటి విమర్శలు చేస్తే దేశం క్షమించబోదని పేట భాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు.ఈసమావేశంలో నాయకులు శనిగారపు రాజేష్, బద్ది ఆనంద్ లు వున్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఓ సిటీలోని క్యాంప్ ఆఫీసులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు క్యాంప్ ఆఫీసుకు చేరుకుని తమ సమస్యలను కొండా మురళి విన్నవించారు.వారి సాధకబాధకాలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ,ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా మురళీధర్ రావు ప్రజలకు స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండా మురళి స్పష్టం చేశారు.బడుగు,బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని కొండా మురళి వారికి భరోసానిచ్చారు.

# అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దారెల్లి రాకేష్



రాజ్యాంగ నిర్మాత . బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి డా"బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై. బోనకల్లు మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దారెల్లి రాకేష్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అంబేద్కర్ అధించిన రిజర్వేషన్ ఫలాలను పొంది ,అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు తో నేడు కేంద్ర హెూమ్ శాఖ మంత్రి గా పదవి స్వీకరించి.ఆ మహానీయున్ని పార్లమెంట్ సాక్షిగా కించ పరుస్తూ మాట్లాడటం సరి కాదని . తక్షణమే అమిత్ షా క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని బోనకల్ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దారెల్లి రాకేష్ డిమాండ్ చేశారు ... ఈమధ్య లిఅంబేద్కర్" అంబేద్కర్"అంబేద్కర్" అనడం ఫ్యాషన్ గా మారింది వాళ్లు అన్నిసార్లు అలా అనడం కంటే దేవుడి పేరును స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుంది అని అమిత్ షా వ్యాఖ్యానించడం నిరంకుశ పాలనకు నిదర్శనం. ప్రపంచ దేశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయులు. ఆయన్ని చులకన గా మాట్లాడితే. అంబేద్కర్ వాదులు, దేశ ప్రజలు సహించ బోరు అని ఆయన అన్నారు..

# సెక్రటేరియట్ అసోసియేషన్ సెక్రటరీగా జె. ప్రేమ్(దేవేందర్) నామినేషన్

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి



అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా జె. ప్రేమ్(దేవేందర్) నామినేషన్ దాఖలు చేశారు. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ ఉన్న అని వివిధ శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ ర్యాలీగా వచ్చి జె. ప్రేమ్(దేవేందర్)కి మద్దతు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారి అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఎన్నికలు నిర్వహిస్తూడడంతో ప్రభుత్వం ఉద్యోగులు అందరూ సంబరాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం కూడా జె. ప్రేమ్(దేవేందర్)కి మద్దతుగా నిలిచింది. అనంతరం జె. ప్రేమ్(దేవేందర్) మాట్లాడుతూ వచ్చేనెల 04న జరగబోయే డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ ఉద్యోగ సంఘ ఎన్నికల్లో మీ అందరి సహకారంతో జనరల్ సెక్రటరీగా పోటీ చేస్తున్నానని అయన తెలిపారు.విద్యార్థి దశ నుంచే ఎన్నో సమస్యల పరిష్కారం కోసం నీతి, నిజాయితీ,నిబద్ధత తో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి జే.ఏ.సి ఏర్పాటులో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర%శీ% ఏర్పాటు అయ్యే వరకు పోరాటం చేయడం జరిగిందని జె. ప్రేమ్(దేవేందర్) అన్నారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ వారసత్వాన్ని, ఆశయాలను కొనసాగిస్తూ సచివాలయం ఉద్యోగుల సంక్షేమం కోసం సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన ఉద్యోగస్తులందరిని కోరారు. వారి అందరి ఆశిస్సులు అందించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలి.

– తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ – ఈ దేశ పౌరులకు అతను క్షమాపణ చెప్పాలి.– అమిత్ షా ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి..ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మండలంలోని ఒక ప్రకటనలో తెలిపారు రాచపల్లి సాగర్ మాట్లాడుతూ, కేంద్రంలో ఒక బాధ్యత గల పదవిలో ఉండి అంబేద్కర్ పై మీరు మాట్లాడిన మాటలు యావత్తు దేశ ప్రజలందరూ గమనిస్తున్నారు అంబేద్కర్ పై అదేవిధంగా రాజ్యాంగంపై మీకు మీ పార్టీకి ఉన్న కుట్ర"డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా, దేశ సమానత్వ స్ఫూర్తికి ప్రతీక. దేశ ప్రజలు ఎప్పటికీ ఆయన సేవలను గౌరవంతో స్మరించుకుంటారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అగ్రకుల దురహంకారాన్ని ప్రదర్శిస్తూ, సబ్బండ వర్గాలను అవమానించే విధంగా ఉన్నాయి. వెంటనే అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనను హోం మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం "అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన మహానేత అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు భారత ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి. ఇది మానవ సమానత్వానికి, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంది. వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని జాతికి క్షమాపణ చెప్పాలని, హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని" తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేశారు.

# మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన పారిశుధ్య కార్మికులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ పరిధిలోని పారిశుధ్య కార్మికులు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు మరియు మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య పనులు చేసుకుని జీవనం గడుపు తున్నాము. మున్సిపాలిటీ రోజురోజుకు దిన దిన అభివృద్ధి చెందుతుండడం వలన మాకు వస్తున్న జీతం చాలక అనేక ఇబ్బందులు పడుతున్నాము. మాపై దయ తలచి సగటున జీతం 22 వేల రూపాయలు పెంచుతూ తీర్మానం చేయాలని కోరుతున్నామని అన్నారు .మేము మురికి కాలువలు,చెత్తాచెదారం అన్నింటిని శుభ్రం చేస్తున్నాము.కొన్ని సందర్భాలలో మాకు అనారోగ్యం పరిస్థితులు ఎదురవుతున్నాయి.అయినా సరే తట్టుకొని పనులు చేస్తున్నాము నిత్యవసర సరుకులకు ధరలు పెరిగాయి. కావున మా పారిశుద్ధ సిబ్బంది బాధలను గమనించి జీతం పెంచాల్సిందిగా కోరుతున్నామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు బి లావణ్య లక్ష్మమ్మ సత్తమ్మ ఎం సునీత ఎం లింగమ్మ స్వప్న ఝాన్సీ పోచమ్మ పద్మ చంద్రమ్మ మల్లీశ్వరి సురేష్ అశ్విని యాదయ్య పారిజాత ముత్యాలు జయమ్మ మైసమ్మ శ్యామల అనిత విజయ లక్ష్మయ్య యాదమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన కాలనీ మహిళలు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 18





హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ఆరవ వార్డులో గత మూడు నెలలుగా త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. త్రాగునీరు రావడంలేదని అధికారులను అడిగితే మోటారు కాలిపోయిందని చెబుతున్నారని అన్నారు. కాలిపోయి మూడు నెలలు అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్బందులు ఉన్నాయని చెప్పినప్పటికీ కనీసం కన్నెత్తి చూడకుండా గ్రామ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని తెలిపారు. త్రాగునీరు కోసం బావులను ఆశ్రయించవలసి వస్తున్నదని, వాటి ఫలితంగా రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్యదర్శి పై చర్యలు తీసుకొని మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, గీత, రాజమ్మ, సంధ్యారాణి, నీలమ్మ, సునీత, రజిత, లక్ష్మి, తదితర మహిళలు పాల్గొన్నారు.

# అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలి

అంబేద్కర్ ని అవమానించిన బీజేపీ పార్టీ వెంటనే దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



భారత దేశ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా గారిని వెంటనే కేంద్ర మంత్రిమండలి నుంచి భర్తరఫ్ చేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రె పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం ర్యాలీగా సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షా మీద చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ చైర్మన్ షమి మక్తర్ గారికి ఎస్సీ కులాలన్నింటికీ న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ఎస్సీ వర్గీకరణ పరదేశికంగా ఆలస్యం కాకుండా వర్గీకరణ చేయాలని కొందరు ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు వర్గీకరణకు వ్యతిరేకంగా జనాభా నిష్పత్తిని మార్చే ప్రక్రియ చేస్తున్నారని వారిని కట్టడి చేసి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్,మైనార్టీ విభాగం చైర్మన్ అజీజ్,డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి ,స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ శ్వేత,బాబు,ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు ఆరూరు సాంబయ్య తాళ్లపల్లి విజయ్,భీమ వినయ్ ఎంవి రాజు ఆనంద్ పాల్ అడ్వకేట్ మహేందర్ భాస్కర్ రమేష్,కిరణ్,నరేందర్,మహిళా నాయకురాలు తాళ్లపెల్లి మేరీ సుధాకర్,రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి

– అంబేద్కర్ని అవమానించడం హేయమైన చర్య – క్షమాపణ చెప్పాలంటూ సీపీఎం నాయకుల డిమాండ్

ప్రజాగొంతుక: డిసెంబర్ 19: చెన్నూరు



చెన్నూర్ కొత్త బస్టాండ్ ఎదుట పార్లమెంటులో అంబేద్కర్ని అవమానపరిచిన బీజేపీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని, ఆయన మాటలు వెనక్కి తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఎం చెన్నూరు మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం ఏరియా కార్యదర్శి బోడెంకి చందు మాట్లాడుతూ, పార్లమెంటులో పదే పదే అంబేద్కర్ను గురించి మాట్లాడే బదులు దేవుణ్ణి ఏడుసార్లు స్మరించుకుంటే స్వర్గం చూస్తారని అగ్రకుల దురాహంకారంతో అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని తీవ్రంగా కండిస్తున్నామని, బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి నేటి వరకు రోజు రోజుకు రాజ్యాంగం మీద దాడి పెరిగిపోతుందని, దానిలో భాగంగానే ఈరోజు అమీషా పార్లమెంటులో మాట్లాడడం జరిగిందని, తక్షణమే బేషరాతుగా భారత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని, దీనిని ప్రజలు ప్రజాస్మిక వాదులు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేస్తున్నామని, భారత రాజ్యాంగం ప్రకారం అమిత్ షా, ప్రధానమంత్రి మోడీ, రాజ్యా%శీ%గం వల్లనే మంత్రి పదవి అనుభవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజలకు క్షమాపణ చెప్పని ఎడల పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని చందు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోహన్, పాయిరాల రాములు, ఉమారాణి, యామిని, తుమ్మ రేణుక, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థు ల్లో ప్రజాస్వామిక క్యాబినెట్ స్ఫూర్తి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ప్రజాస్వామ్యంలో ఓటింగ్ సరళిని నేర్పిన మాదిరి ఎన్నికలు ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్ కోసం విద్యార్థుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పెంపొందించేందుకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన మాదిరి ఎన్నికలు నిర్వహించారు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో గత పది రోజులుగా విద్యార్థి అభ్యర్థుల ఎంపిక ,నామినేషన్ పత్రాల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, పోటీలో నిలిచిన అభ్యర్థులచే పాఠశాల,విద్యార్థుల అభ్యున్నతికి వారు ఏమి చేస్తారో ప్రత్యక్షంగా ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ గెలిచిన అభ్యర్థులకు ఫలితాల ప్రకటన లాంటి వివిధ దొంతరలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అర్థమయ్యేలా తర్ఫీదును ఇచ్చారు ఈ మాదిరి ఎన్నికలలో సిద్దు పదవ తరగతి కార్తీక్ 9వ తరగతి మనోజ్ 8వ తరగతి వరుసగా మొదటి మూడు స్థానాల్లో ఓట్లు సాధించి స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్ కు ఎన్నికయ్యారు తదనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్, మై ఎన్నిక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎన్నికల సరళిని ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం ఎలా పరిడవిల్లుతుందో సమాజ అభివృద్ధిలో విద్యార్థులుగా మీ భాగస్వామ్యం ఏమిటి అనే విషయాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మాధురి ఎన్నికల సమీక్ష సమయంలో తెలియజేశారు

# ఏబిసిడి వర్గీకరణ న్యాయమైంది

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లా అన్నమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై నియమించిన కమిషన్ చైర్మన్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి షమీం అక్తర్ ఎస్సీల వర్గీకరణను రాష్ట్రంలో త్వరగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ లేకుండా అనేక ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఆపి ఎస్సీ ల వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ భర్తీ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు.కందికట్ల విజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మాసాని గోపాల్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ధర్మయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజు మాదిగ ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి ముత్యాల మల్లేశం మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు వర్ధన్నపేటఎర్ర సంతోష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వర్ధన్నపేటబిర్రు బిక్షపతి మాదిగ ఎం ఎస్ పి మండల అధికార పరిధి వర్ధన్నపేటబిర్రు ప్రభాకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి వర్ధన్నపేట అయితే జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాయపర్తి బిర్రు రమేష్ మాదిగ మండల అధ్యక్షులు ఎమ్మెస్ ఎఫ్ వర్ధన్నపేట గారే నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాయపర్తితీరని రాజు మాదిగ మండల నాయకులు రాయపర్తి అయిత చందు మాదిగ సింగారపు అశోక్ మాదిగ కిల వరంగల్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యను స్వయంగా పరిశీలించి.. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశం...

శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 19 (ప్రజాగొంతుక) :





శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో భూగర్భ డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యపై గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జలమండలి అధికారులు,స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. భూగర్భ డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం" అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,సీనియర్ నాయకులు, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కక్ష్యపురితంగా తనపై అసత్యపు వార్త కథనాలు ప్రచురించి రాజకీయ పబ్బం గడుపుకునే వారిపై చట్టపరమైనచర్యలు : పిఏసి చైర్మన్ అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 19 (ప్రజాగొంతుక) :**



అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా కేసు వేస్తామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. సీలింగ్ భూములు సమర్పయామి అంటూ ఓ పత్రిక.. తనపై లేనిపోని అవాస్తవాలు.. అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన ఓ కథనాన్ని వడ్డి వార్చింది. తనకు పత్రికలు, అన్నా మీడియా అన్నా గౌరవం ఉందని అన్నారు.కాగా కొందరు కావాలనే రాజకీయ లబ్ధి కోసం మాపై బురదచల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం ఓ పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అసత్యం, అవాస్తవాలు అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు.తనను రాజకీయంగా ఎదురుకోలేక నా పరవుకు భంగం కల్పించేలా అసత్య వార్తలు ప్రచురించిన వారి పై చట్టపరమైన ,న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. దాన్ని ఎవరు రాశారు. ఎందుకు రాశారు అనేది పక్కన పెడితే మేము 2000 సంవత్సరానికి ముందుగానే కుత్బుల్లాపూర్ మండలంలో తన కష్టార్జితంతో రాజకీయాల్లోకి రాకముందే మా కష్టార్జితంతో అక్కడ స్థలాలు కొనుగోలు చేశామని, నా కుటుంబ సభ్యుల పేరు మీదుగా 4 ఎకరాలు, ఇతరుల పేర్ల మీద 7 ఎకరాలు కొనుగోలు చేశాము. మొత్తం 11 ఎకరాలు క్లియర్ టైటిల్ ఉన్న భూమిని మాత్రమే కొనుగోలు చేశామన్నారు. నేను కొన్న ఏ ఒక్క భూమి ఎకరం స్థలం కూడా ప్రభుత్వ భూమి కానీ, ఈనాం స్థలాలు కానీ లేవు. అలాంటి భూములను కొనుగోలు చేసే అవసరం తనకు తేదన్నారు ఎమ్మెల్యే గాంధీ. కుత్బుల్లాపూర్ మండలంలో తానేదో ఈనాం భూములను, జాగీరు భూములను కొనుగోలు చేసి, ఇంకొన్ని భూములు కబ్జా చేసినట్టు గులాంగిరి పత్రిక చేసిన ఆరోపణలు నిజం అని తేల్చే దమ్ముందా.. మీరే ఆరోపణలు వినిపిస్తున్నాయని రాశారు. అంటే వాస్తవాలు కానివే ఆరోపణలు ఎవరికైనా అర్థం అయి ఉంటుంది. రాజకీయాల్లోకి వచ్చాక నా నియోజకవర్గం అయిన శేరిలింగంపల్లిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. నేను ఎక్కడైనా కనీసం గజం జాగా కూడా కబ్జా చేసినట్టు నిరూపించే దమ్ముందా.. నేను పార్టీ మారిందే భూ కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకు అని రాశారు. నేను గత రెండు పర్యాయాలు, దాదాపు 9 సంవత్సరాల పాటు బీఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగాను అప్పుడు అదే బీఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎంతోమందిపై చాలా పత్రికల్లో భూ కబ్జాలకు సంబంధించిన వార్తలు కోకొల్లలుగా వచ్చాయి. నాపై ఎన్నడూ కబ్జాలకు సంబంధించిన వార్త అయినా వచ్చిన దాఖలాలు లేవు. కానీ నేను శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకోసం పార్టీ మారగానే నాపై గులాంగిరి పత్రికల అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన వార్తలు రాపించారు. మీరు ఆరోపిస్తున్నట్టు నేను 30 ఎకరాల భూమిని కబ్జా చేసినట్టు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే. ఆ భూమికి నాలా కన్వర్షన్ చేసి కొంతమేర అమ్మానని రాశారు. నేను ఆ 30 ఎకరాలలో కబ్జా చేసినట్టు మీకు నిరూపించే దమ్ముందా..మీరు ఆరోపించినట్టు నిరూపిస్తే ఆ 30 ఎకరాల భూమిని మీకు గాని మీ పత్రిక సంస్థ కు గాని తిరిగి ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. లేదంటే మీరు రాసినవి అసత్యాలని ఒప్పుకోవడంతో పాటు క్షమాపణ చెప్పాలి. అలాగే మీతో ఎవరు ఎందుకు రాపించారో రాష్ట్ర ప్రజలకు వివరించాలి. లేదంటే మీపై మీ పత్రికపై పరువు నష్టం దావా వేసేందుకు ఏ మాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తున్నా. అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా వేస్తామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు.

# స్వచ్ఛతలో కోరుట్ల కు చేంజ్ మేకర్స్ అవార్డు

కోరుట్ల మున్సిపాలిటీకి అరుదైన గౌరవం చేంజ్ మేకర్ అవార్డు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి
రాష్ట్రంలోని 20 మున్సిపాలిటీల కమిషనర్లకు పిలుపు ప్రజా గొంతుక ప్రతినిధి ,కోరుట్ల






జగిత్యాల్ జిల్లాలోని కోరుట్ల మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. కమిషనర్ బట్టు తిరుపతి గారు న్యూ ఢిల్లీలోని కేంద్ర విజ్ఞాన కేంద్రం (సెంటర్ ఫర్ సెన్స్ అండ్ ఎన్విరాన్మెంట్-సీఎస్ఈ), హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వ హించనున్న చేంజ్ మేకర్స్ కాన్క్లేవ్లో పాల్గొనాలని అవార్డు అందుకున్నారు. న్యూ ఢిల్లీలోని హాబిటాట్ సెం టర్లోని సిల్వర్ ఓక్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం నిర్వహించనున్నారు. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూపామిశ్రా, నేషనల్ మిషన్ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా..కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ 2.0లో భాగం గా సిటీ సాలిడ్ వేస్ట్ యాక్షన్ ప్లాన్ (సీఎస్ఈడబ్ల్యూఏపీ) అమలులో సత్ఫలితాలను సాధించినందుకు ఈ గుర్తింపు లభించనుంది. ఎంపికైన మున్సిపాలిటీల కమిషనర్లు వారి అనుభవాలను పంచుకునేందుకు అవకాశం కల్పించనున్నారని సమాచారం. పట్టణాల్లో బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) స్థితి ని కొనసాగించడంతో పాటు, వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబర్చడం,%ఙ=జజ% సెంటర్ %ూఎ+ం% ,పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే మున్సిపాలిటీలు కార్యక్రమంలో పాల్గొననున్నాయి.ఎంపికైన మున్సిపాలిటీలు ఇవేరాష్ట్రంలోని 20 మున్సిపాలిటీల కమిషనర్లకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఇప్పటికే ఆహ్వానాలను పంపించారు. కోరుట్ల, కొత్తప ల్లి,దమ్మాయిగూడ, తూప్రాన్, ఘట్కేసర్, ఆదిబట్ల, సూర్యాపేట, ఇల్లందు, సిద్దిపేట, మణికొండ, అమీన్పూర్,పీర్జాదిగూడ, తుర్కయంజాల్, హుస్నాబాద్, శం షాబాద్, నార్సింగి, మహబూబ్నగర్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, నాగారం మున్సిపాలిటీల కమి షనర్లకు నవంబర్ నెలలో ఆహ్వానాలు అందాయి. దేశంలోని 24 రాష్ట్రాల నుంచి సుమారు 100 మున్సిపాలిటీలకు ఈ అవకాశం దక్కింది.ప్రణాళికలు రూపొందిస్తాంచేంజ్ మేకర్స్ కంక్లేవ్ ఆహ్వానం అందడం ఆనందంగా ఉంది. దేశంలోని 100 మున్సిపాలిటీల్లో కోరుట్ల కి చోటు దక్కడం గర్వించదగ్గ విషయం. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతం గా పారిశు ద్ధ్య నిర్వహణ చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తాం.- బట్టు తిరుపతి, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల.

# బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం......అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి

శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 19 (ప్రజాగొంతుక)





: బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు గురువారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ,నెహ్రూలను విమర్శిస్తున్న మీరు ఇప్పుడు అంబేద్కర్ వెంటబడ్డారు,అమిత్షాపై చర్యలు తీసుకునేంతవరకూ కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని హెచ్చరించారు. పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నిరసనగా చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు కవి రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంబీసి చైర్మన్ జేరిపాటి జైపాల్ తో కలిసి పాల్గొని అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు శేరిలింగపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జాతి సమానత్వం,రాజ్యాంగ గౌరవమే మా కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం" అని భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కరే మాకు ప్రజలందరికీ దేవుడు అని,అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగంగా బీజేపీ వ్యాఖ్యలు ఉన్నాయని,మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని అన్నారు,రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందని,మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందని,మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని,బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్ లక్షల, కోట్లు సార్లు అయినా డా.అంబేద్కర్ పేరు తలుస్తునే ఉంటుందని,నిత్యం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తప్పుపడుతున్న మీరు, ఇప్పుడు అంబేద్కర్ను కూడా తూలనాడుతున్నారు. లిరాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇప్పటికే బీజేపీపై పోరాడుతున్న కాంగ్రెస్, ఇప్పుడు అంబేద్కర్కు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా కూడా నిరసనలు తెలుపుతుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్,మన్నేపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు ఆలీ,కట్ల శేఖర్ రెడ్డి,కటికె రాజు,సూరి రాథోడ్,సుధాకర్,కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,జెరిపేటి రాజేష్,రాము గౌడ్,యాదయ్య,అక్బర్,హనీఫ్,పద్మ రావు,సద్దిక,శివ కుమార్,నర్సింగ్ రావు మహిళలు పార్వతి,శాంత తదితరులు పాల్గొన్నారు..

# అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కేంద్ర హెూం శాఖ మంత్రి నుండి తొలగించాలి కోరుట్లలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని, వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళు లర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన పార్లమెంటులో అవగాహన లేని మనువాదుల మాటలు మాట్లాడిన అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో అమిత్ షా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహంకారపూరిత మాటలను పార్లమెంటులో అమిత్ షా మాట్లాడారని ఆరోపించారు. అంబేద్కర్ ..అంబేద్కర్... అంటూ ఆయన పేరు తీయడం ఓ పేషన్ అయిపోయిందని అదేవిధంగా దేవుని పేరు తెలిస్తే పుణ్యం వస్తుందని అని మనువాదు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతో ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే పదవులను అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనుభవిస్తున్నారన్నారు. అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆయనను కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుండి తప్పించి దేశ దళిత సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, బద్ది మురళీధర్ ,దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ , గురువంతులు నారాయణ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం, రామిండ్ల రాంబాబు ,మండలంలోని వివిధ గ్రామాల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

# వరంగల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మీడియా సమావేశం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ కామెట్స్ ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి

నన్ను తమ్మునిగా భావించి వచ్చినందుకు మీడియా వారికి ధన్యవాదాలు.ఒక బి సి నాయకునిగా ఇంతవరకు వచ్చాను అంటే అది ప్రజల పుణ్యమేగత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడూ కబ్జా ధారునిగా నాకు పెరులేదు.ఓం నమః శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైద్రాబాద్ లో కలిశారు.నమశ్శివాయ ను దగ్గరికి తీయడంలో నా స్వార్థం ఉంది, ఎందుకంటే నమశ్శివాయ కేటీఆర్,కేసీఆర్,కవిత దూరం అవుతారు కాబట్టి.నేను ఎప్పుడూ కార్మికుల పక్షాననే ఉంటా అజంజహి గ్రౌండ్ లోని కార్మిక భవనం స్థలం కూడా పరిధిలో లేదు.అజంజహి గ్రౌండ్ లోనీ స్థలాన్ని కొండా మురళీ కబ్జా చేశాడు అని కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.కార్మిక భవనం స్థలం విషయంలో నా ప్రమేయం ఉండదు.అజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తా.పేదలను అదుకోవడమే తప్ప,కబ్జాలకు పాల్పడడం కొండా మురళీ చరిత్రలో లేదు.ఆజంజాహి భూములు జోలికి వెళ్లిన వాళ్ళు అందరు నష్టపోయారు.ఆజంజాహి భూములన్ని పేద కార్మికులకే చెందాలి.



# ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి...

జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష విద్యార్థులలో పఠనం ,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు
ప్రతి రోజూ పాఠశాలలో 7,8వ పీరియడ్స్ లో రిమీడియట్ బోధన ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నాను.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక విద్యను మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కృషి చేయాలని , విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు బోధన ప్రక్రియలో కొన్ని లోటు పాట్లు గమనించడం జరిగిందని, వాటిని గుర్తించి అన్ని పాఠశాలలలో వీటిని అభివృద్ధి చేయుటకు జిల్లాలోని ఒక వెయ్యి 75 మంది ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు డిఆర్పీల ద్వారా 14 మండలాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా మనువాద వ్యాఖ్యలను ఖండించండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్: 19




అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి కెవిపిఎస్హాలియా లో అమిత్ షా దిష్టిబొమ్మదగ్ధంకేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాధులు ఖండించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం హాలియాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హెూం మంత్రి అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, ఈ సందర్భంగా కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కి ఉన్న అవగాహణనను వ్యక్తం చేశారని అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారని అన్నారు, దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలన్నారు .ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలపడం హర్షణీయమన్నారు.ఈ మతోన్మాద చర్యను కెవిపియస్ ఖండిస్తుందన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదే పదే అతడిని స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుందనడం సిగ్గు చేటన్నారు. అలా అనటమే కాకుండా మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని ఏగతాళిగా మాట్లాడటం తగదన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారం లోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చేటన్నారు . నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగం పై, ప్రభుత్వరంగ సంస్థలపై దాడి జరుగుతుందన్నారు ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు దుబ్బ రాంచంద్రయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, కెవిపిఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె బషీర్, జగదీశ్, పోదిల వెంకన్న, మేకల వెంకన్న,పండు,రవి నాయక్, సతీష్, అరవింద్, శివ తదితరులు పాల్గొన్నారు

# చదువు చెప్పే ఉపాధ్యాయులు సమ్మెకు పోతే మా చదువెట్ల సాగెను..?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: డిసెంబర్: 19




సమగ్ర శిక్ష ఉద్యోగల సమస్యలను పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూ అనుముల బీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హాలియా మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగిందిఅనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బోధన మరియు బోధనేతర సిబ్బంది సమ్మె చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు కనపడతలేవా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అహంకార ధోరణితో నడవడం సరైనది కాదు, సుప్రీంకోర్టు తెలియజేసిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం అంటూ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్నారు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చలు జరుపి వారి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరివింపజేయించాలిన్నారు లేనియెడల విద్యార్థులను, ఉద్యోగులను ఐక్యం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్షిత్ సంతోష పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

/మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిణి యాదగిరి రావు



డిసెంబర్ 30వ తేదీన నల్లగొండలో జరిగే సిపిఐ పార్టీ వందేళ్ళ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని నిర్వహించే పారి బహిరంగ సభను జయప్రదం చేయాలని మునుగోడు మాజీ శాసనసభ్యులు బుజ్జిణి యాదగిరిరావు పిలుపునిచ్చారు .చౌటుప్పల్ లో బహిరంగ సభ గోడపత్రిక ను ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి బ్రిటిష్ పాలనను అంతమందించడంలో కీలకపాత్ర పోషించారని, బ్రిటిష్ వారి ప్రభుత్వం నిషేధానికి గురైన అజ్ఞాతంలో ఉన్న నాయకులు పార్టీని అంచెరించలుగా పెంచుతూ భారతదేశ వ్యాప్తంగా అనేక కార్మిక ఉద్యమాలు నిర్వహించి సిపిఐ పార్టీని విస్తరించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నైజామును తరిమికొట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘనత సిపిఐ కి ఉందని, వందల ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీదనీ అన్నారు గతం ఎంతో ఘన చరిత్ర గల సిపిఐ పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదురైన ప్రజా సమస్యలనే ఎజెండాగా పోరాటాలు నిర్వహించారని ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజల గొంతుకగా సిపిఐ పార్టీ ఉంటుందని ,తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలు సైదాంతిక అవగాహన లేని పార్టీ వస్తుంటాయి పోతుంటాయి కానీ సిపిఐ పార్టీ నూరేళ్లుగా భారతదేశంలో రెపరెపలాడుతుందని భవిష్యత్తులో తప్పకుండా ఏదో ఒక రోజు మార్పు సాధ్యమని కమ్యూనిస్టుల పార్టీకి మంచి రోజులు తప్పకుండా వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 30న జరిగే భారీ బహిరంగ సభలకు వేలాదిగా తల్లిని రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ,మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొండూరి వెంకటేష్, పిల్లి శంకర్, నరసింహ ,రహమాన్ బత్తుల సుధాకర్ ఒంటరి వెంకటేష్ సైదులు , ఏదెల్లి శీను, ఆరుట్ల బాబు,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్ వీపీడీ మాస్టర్ మైండ్స్ ఐదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

ముఖ్యఅతిథిగా చైర్మన్ జిట్ట బాలకృష్ణ రెడ్డి ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఎస్ఎస్ వీపీడీ మాస్టర్ మైండ్స్ ఐదో వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గౌడ్ ముఖ్య పాత్ర పోషించగా, చైర్మన్ బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకను మరింత ప్రత్యేకం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ,“మధుసూదన్ గౌడ్ నేతృత్వంలోని మాస్టర్ మైండ్ టీం అత్యధిక ప్లాట్ల విక్రయాలు జరిపి గొప్ప విజయాలు సాధించింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకురావడానికి మా పూర్తి సహాయాన్ని అందిస్తాను” అని పేర్కొన్నారు.మాస్టర్ మైండ్ టీం లీడర్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ,”గత ఐదేళ్లుగా మా టీం లీడర్ల సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాము. అత్యధిక ప్లాట్ల విక్రయాలతో కంపెనీకి మంచి గుర్తింపు తెచ్చుకోవడం గర్వకారణం. ఈ విజయానికి మా టీం సభ్యులకే క్రెడిట్ దక్కాలి. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను” అని అన్నారు.ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖుల హాజరు, లీడర్ల అభినందనలు, సక్సెస్ స్టోరీలు ఈ కార్యక్రమానికి ఎస్ ఎస్ ఎస్ వి పి డి లీడర్స్ పాల్గొన్నారు.

# జాతీయ కళా రత్న అవార్డు పొందిన వీరాంజనేయులు గౌడ్ కు సన్మానం..

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఇటీవల బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ఫంక్షన్లో జాతీయ కళా రత్న అవార్డు పొందిన సోలిపూర్ నివాసి పులిమామిడి వీరాంజనేయులు గౌడ్ ను గురువారం నాడు షాద్నగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ మాట్లాడుతూ... కలల పట్ల ఎంతో మక్కువ కలిగిన వ్యక్తి వీరాంజనేయులు గౌడ్ అని వారిని సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ వారికి ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ... కళాకారులు ప్రదర్శించే కలలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, కళాకారులకు ఎక్కడికి వెళ్లినా సముచిత గౌరవం దక్కుతుందని, సమాజంలో ఏ మార్పు రావాలన్నా కళాకారుల చేతనే అది సాధ్యపడుతుందని కళాకారులను ఇటు ప్రభుత్వ రంగ సంస్థలు అటు స్వచ్ఛంద సంస్థలు గుర్తించి గౌరవించటం చాలా గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, కళాకారులు శివప్రసాద్, సిఐటియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... నన్ను గౌరవించి నాకు ఈ సన్మానం చేసిన పెద్దలకు ధన్యవాదాలు అని అన్నారు.

# సంఘీభావం తెలిపిన సిఐటియు ప్రతినిధి బృందం

జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కు సిఐటియు మద్దతు.గత పది రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి సమస్యలు పరిష్కరించాలని గత పది రోజులుగా సమ్మె చేస్తున్న సందరరేలో వారి డిమాండ్స్ పరిష్కరించాలని గురువారం వారి సమ్మె శిబిరాన్ని సిఐటియు ప్రతినిధి బృందం సందర్శించి సంఘీభావం తెలిపింది.ఈ సందరరేగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను వారి ఈ పేస్కేల్ అమలు చేయాలని జీవిత బీమా, ఆరోగ్య బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, యూనియన్ ప్రతినిధి బృందాన్ని చర్చలకు పిలిచి సమ్మెను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించారని అన్నారు.ప్రభుత్వ స్పందించేదాకా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఈ జి,జ్యోతి,,సిపెల్లి రవీందర్, ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మాల మహానాడు నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి : ఆత్మకూర్ డిసెంబర్ 19



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లోని నీరుకుల్లా గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వాక్యాలకు నిరసనగా నీరుకుల్లలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్చంద్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది మాల సంఘం కమిటీ హాల్ నుండి గ్రామ బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు దిష్టిబొమ్మను ఊరేగించి చెప్పులతో కొడుతూ దగ్ధం చేశారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీని భూస్థాపితం చేస్తామని తెలంగాణలో బిజెపి పార్టీని అధికారంలోనికి రానివ్వమని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో నృతకని వనం తుప్పరి ప్రభాకర్ న్యాతగాని పైడి వంగేటి చంద్రన్న దాసరి కమలాకర్ సిరిమిల్ల రాజేందర్ సిరిమిళ్ళ విజయకుమార్ తుప్పరి రమేష్ గజ్జల బిక్షపతి గజ్జల మహేందర్ నేతకాని ప్రదీపు మరియు నీరుకుల్లా మాల కుల సంఘం నాయకులు అందరు పాల్గొన్నారు

# అంబేద్కర్ ను అవమానించడం రాహుల్ గాంధీ పై భౌతిక దాడి చేయడం అత్యంత హేయమైన చర్య

– అమిత్ షా బే షరతుగా క్షమాపణ చెప్పాలి.– బిజెపి ఎంపీలు ప్రజా ప్రతినిధులా? వీధి రౌడీలా? అని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ ప్రశ్న



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మీద కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ డిమాండ్ చేశారు.అంబేద్కర్ గారిని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు శాంతియుత మార్గంలో నిరసన తెలిపిన క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ గారిని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం ముమ్మాటికి సహించని చర్యని, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ గారి కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ గారు సిద్ధమని చెప్పడం కానీ సగటు అంబేద్కర్ వాదికి ధైర్యాన్నిచ్చే అంశమని. ఒంటెద్దు పోకడతో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, ఇది ముమ్మాటికి దేశ ప్రజలను అవమానించడమే అని అమిత్ షా నిరంకుశతత్వాని వీడి హుందాతనంగా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ ప్రజలందరూ పురవీధుల్లో బహిరంగ నిరసనకు తెలియజేస్తామని హెచ్చరించారు.

# ఉత్సాహంగా సీఎం కప్ జిల్లా స్థాయి జూడో, రెజ్లింగ్ పోటీలు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్




పెద్దపల్లి జిల్లా క్రీడా శాఖ, పెద్దపల్లి జిల్లా జూడో, రెజ్లింగ్ క్రీడా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం కప్ 2024 జిల్లా స్థాయి జూడో, రెజ్లింగ్ ఎంపిక పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలను సుల్తానాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి ఎస్ సురేష్, జిల్లా వాలీబాల్ సంఘం, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, పెద్దపెల్లి జిల్లా జూడో సంగం అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీను వాస్, పెద్దపెల్లి జిల్లా పేటా సంగం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్ , దాసరి రమేష్, పెద్దపెల్లి జిల్లా జూడో , రెజ్లింగ్ క్రీడా సంఘాల కార్యదర్శులు సిలివేరి మహేందర్ వంశీ, ఫిజికల్ డైరెక్టర్లు కడారి రవి, ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ క ృష?ప్రియ, పెద్దపల్లి జిల్లా జూడో సంగం ప్రతినిధులు అడ్డగుంట రాజేందర్, మంద శ్రీనివాస్, వివిధ మండలాల నుంచి వచ్చిన రెజ్లింగ్ జూడో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ సంస్థాగత బలేపేతమే బూత్ కమిటీల లక్ష్యం

బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ పూర్తి బూత్ కమిటీ వేశారు.నూతన బూత్ అధ్యక్షులు గా మారబోయిన రాజమల్లి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందరరేగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా బలోపేతమే బూత్ కమిటీ ల లక్ష్యం అని,ఆ దిశలో క్రియాశీలక సభ్యత్వం నిర్వహించి అనంతరం ప్రతి పోలింగ్ బూత్ అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.దేశంలో కానీ రాష్ట్రంలో కానీ వేరే పార్టీలో బూత్ విధానం ఉండదని ఒక భారతీయ జనతా పార్టీలోనే ఈ విధానం అమలులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్,మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొంతం శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,మండల సభ్యత ప్రముఖ్ ఈర్ల నవీన్ కుమార్,గడ్డం శ్రీనివాస్,మారబోయిన విద్యాసాగర్,మారబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు నిర్ణయాలు తీసుకున్న అధికారులను సస్పెండ్ చేయాలి.

ప్రైవేట్ భూముల ఇండ్ల ప్లాట్లను నిషేధిత భూములు గా చూపడం సరికాదు. రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్. ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ప్రైవేట్ వ్యక్తులు ముప్పై ఏళ్ల క్రితం వెంచర్ లలో కొనుగులు చేసిన భూములను నిషేధిత భూముల జాబితాలో పెట్టి తప్పుడు నిర్ణయాలు తీసుకొని ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలనీ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వం ను కోరారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం లో నిషేధిత భూముల జాబితా ను సరిచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా అయన విలేకరులతో మాట్లాడుతూ 30ఏళ్ల క్రితం సూర్యాపేట పట్టణం లోని ఈనాడు ఆఫీస్, కొత్త బస్టాండ్, ఎస్వి కళాశాల సమీపంలో చేసిన వెంచర్ లలో ఎంతో మంది పేదలు భూములు కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం ఎల్ ఆర్ ఎస్ చేసుకోవాలని సూచిస్తే ప్రజలు ప్రభుత్వ కార్యాలయం కు వెళ్తే వారి భూములు నిషేధిత భూములు గా ఆన్లైన్ లో చూపడం తో ఆందోళన కు గురౌతున్నారని చెప్పారు. ఈ విషయం పై అధికారుల ను సంప్రదిస్తే తమకు సంబంధం లేదని పై అధికారుల ను కలవాలని చెప్పడం తో సామాన్యులు తీవ్ర మనోవేదన కు గురౌతున్నారని అన్నారు. సొంత డబ్బులు, అప్పు చేసి తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్ కోసం భూములను కొంటె ఇప్పుడు తమ భూములు నిషేధిత భూములు గా ఆన్లైన్లో చూపడం తో ఎంతో మంది కార్యాలయం ల చుట్టూ తిరుగుతున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారిచేసి ఆన్లైన్లో జరిగిన పొరపాట్ల ను సవరించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్ ఆర్ ఎస్ కోసం ఆఫీస్ లో సిబ్బంది ని పెంచాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రయివేట్ భూముల ను అధికారులు ప్రభుత్వం భూములు గా చూపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలొ ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నె శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దంతల రాంబాబు జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్ జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆకుల మారయ్య గౌడ్, ఐతగాని మల్లయ్య గౌడ్, ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పాష, నీలయ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు . సీఎం కప్ పోటీలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ వేణు .

ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్



క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ప్రతిభను మెరుగుపరుచుతాయని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా సీఎం కప్ కబడ్డీ,వాలీబాల్, ఖో ఖో పోటీలు డి వై ఎస్ ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.ఈ సందరరేగా అడిషనల్ కలెక్టర్ వేణు మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని,క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ప్రతిభను మెరుగుపరుచుతాయని అన్నారు. ఇంటర్మీడియట్ అధికారి కల్పన మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు అని ఇక్కడ నుంచి ఆడే క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని, అదేవిధంగా సుల్తానాబాద్ లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని, ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతగా క్రీడాకారుడు కాబట్టి క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ నిర్వహిస్తున్నారని, గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని అన్నారు.పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ,క్రీడాకారులకు అవసరమయ్యే వసతులను కల్పించడం జరిగిందని, గెలిచిన క్రీడాకారులకు బహుమతులు కూడా అందించడం జరుగుతుందని, మంచి ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) వేణు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా క ృష?, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్రోజు శ్రీనివాస్, పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, రాష్ట్ర ఒలంపిక్ సంఘ సభ్యుడు సిలివేరి మహేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, ప్రణయ్, సంధ్య, లక్ష్మణ్, ఆసియా, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, సీనియర్ క్రీడాకారులు బైరగోని రవీందర్, ముస్తఫా, సంపత్, సత్యం ,ఇక్బాల్, శివ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

– మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిషా? రెడ్డి ధ్వజమెత్తారు.తమకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పది రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని గురువారం గుజ్జుల పరామర్శించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని,గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు నెరవేర్చాలని అన్నారు.పనికి తగిన వేతనం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు బిజెపి అండగా ఉంటుందని,అసెంబ్లీలో ఈ విషయాన్ని చరంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. రాజ్యాంగబద్దంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను ఆయన ఎండగట్టారు.ఉద్యోగులను బెదిరింపులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని గుజ్జుల హెచ్చరించారు.సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,మండల అధ్యక్షులు పర్స సమ్మయ్య,బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, అక్కేపల్లి క్రాంతి కుమార్,శివంగారి సతీష్,బెజ్జంకి దిలీప్,రాజవీర్,ఎండి ఫహీం,సందీప్,మోర మనోహర్,మొండెద్దుల జగన్,ముత్యాల సంతోష్ లతో పాటు రాష్ట్ర నాయకులు కుంబాల సుధాకర్,కేజిబివి రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్,పెద్దపల్లి మండల అధ్యక్షుడు సుందరగిరి శ్రీనివాస్,సమగ్ర శిక్ష ఉద్యోగులు,పాల్గొన్నారు.



# డీఈఓ కి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ ఆధ్వర్యం లో పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి కి వినతిపత్రం అందచేశారు,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొడుతూ ప్రజల ఆస్తులకు భంగం కల్పిస్తున్న రౌతు కవిశ్వర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్నకొండ ఆదిత్య, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన మేయర్, డిప్యూట్ మేయర్

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 19, జవహర్ నగర్ ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పర్యవేక్షించి, వారితోకలిసి భోజనం చేసిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూట్ మేయర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు, అనంతరం పిల్లలు భోజనం చేసే ప్లేట్లను వారు తక్షణమే అందించడం జరిగింది.

# అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి

బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ,నెహ్రూలను విమర్శిస్తు , ఇప్పుడు అంబేద్కర్గారివెంటబడ్డారు,అమిత్షాపై చర్యలు తీసుకునేంతవరకూ కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని. హెచ్చరించారు. “జాతి సమానత్వం,రాజ్యాంగ గౌరవమే మా కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం” అని భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కరే మాకు ప్రజలందరికీ దేవుడు అని,అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగంగా బీజేపీ వ్యాఖ్యలు ఉన్నాయని,మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని అన్నారు,రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందని,మన రాజ్యాంగం మీద, బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందని,మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని,బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్ లక్షల, కోట్లు సార్లు అయినా డా.అంబేద్కర్ పేరు తలుస్తునే ఉంటుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇప్పటికే బీజేపీపై పోరాడుతున్న కాంగ్రెస్, ఇప్పుడు అంబేద్కర్కు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నారు.

## ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు పాల్గొన్న పలువురు యువ నాయకులు



# రాష్ట్ర ఒలంపిక్ సంఘ సభ్యునికి ఘన సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులుగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సిలివేరి మహేందర్ఎన్నికైన సందరరేగా పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు,జిల్లా విద్యాశాఖ అధికారి, డివైస్ ఓ, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి, పెద్దపెల్లి జిల్లా పేట సంఘం, పెద్దపల్లి జిల్లా కబడ్డీ సంఘం, తదితర సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సుల్తానాబాద్ నుండి రాష్ట్రస్థాయి సంఘ సభ్యుడిగా ఎదిగిన సిలివేరి మహేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు.



# కేజీ వీల్స్ ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంకేజీ వీల్స్ ట్రాక్టర్ బైక్ ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ఘటన గురు వారం రాత్రి మండల కేంద్రంలోని గోపాల్ నగర్ గ్రామంలో చిన్న రామ చర్ల రోడ్డుకు జరిగింది. బచ్చన్నపేట ఎస్సై హమీద్ తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్నపేటమండలంలోని నక్క వాని గూడెం గ్రామానికి చెందిన గుంటిపెల్లి యాద గిరి(55) పని నిమిత్తం బైకుపై చిన్నరామచర్ల గ్రామానికి వెళ్తున్నాడు. ఈ



క్రమంలో బచ్చన్నపేటకు చెందిన శివ రాత్రి వెంకటేశ్ ట్రాక్టర్ కేజీవిల్స్ తో ఎదురుగా వస్తూన్న బైక్ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై హమీద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సదుద్దే ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్. అంబేద్కర్ కి

వినతిపత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా: డిసెంబర్: 19

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సదుద్దే ప్రసాదించాలని అంబేద్కర్ కి వినతిపత్రం అందించిన తాజా మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నల్లమోతు భాస్కర్ రావు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ కట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూకొడంగల్ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రావు , కోదాటి దుర్గయ్య , నక్క శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనున్న... ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మారుమూల గ్రామాల ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ బచ్చన్నపేట శాఖ మేనేజర్ గురుప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు అద్భుతమైన బ్యాంకింగ్ సేవలు అందించిన ఆంధ్రపదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు భారత సర్కార్ ఆర్థిక సేవల విభాగం ( డి ఎఫ్ ఎస్) వారి ఆదేశానుసారం జనవరి 1, 2025 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా రాష్ట్రంలో అత్యధిక శాఖలతో ఆవిర్భావించబోంతుందని తెలిపారు. కేంద్ర సర్కార్ గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేస్తూ.. ప్రతి రాష్ట్రానికి ..ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకోబోతుందని తెలిపారు. మార్పులో భాగంగానే తెలంగాణలో ఉన్న 493 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలు, 9 రిజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం అవ్వనున్నాయని చెప్పారు. ఈ మార్పు సందర్భంలో ఈనెల 28,29,30,31 తేదీల్లో నాలుగు రోజులపాటు బ్యాంకు సేవలు నిలిచిపోతాయని ఖాతాదారులు గమనించాలని కోరారు. దీంతో నాలుగు రోజుల పాటు సాంకేతిక సేవలైన నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, బ్యాంకు చెందిన ఫోన్పే, గూగుల్పే, ఏటీఎం ఇంకా మరికొని సేవలకు అంతరాయం ఏర్పడనుందన్నారు.. ఇందకు తమ ఖాతాదారులు ఈనెల 27వ తేదీలోపు అత్యవసరమైన బ్యాంకింగ్ ఆర్థిక లావేదేవీలు నిర్వహించుకోవాలని మేనేజర్ సూచించారు.. తిరిగి 1 జనవరి 2025 నుంచి మెరుగైన సేవలతో ఖాతాదారులకు అందుబాటులోకి వస్తామని తెలిపారు. ఈ సమయంలో ఖాతాదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, రేపటి మెరగైన సేవలకోసం జరిగే మార్పునకు ఖాతాదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. ఆయన వెంట ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ అనుషా, క్యాషియర్స్ పవన కృష్ణ ,ఆకాంక్షలు, ఉన్నారు.